TEL:T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

9440555990

పబ్లిషర్ : హైదరాబాద్ సంపుటి :01 సంచిక : 312 ఆదివారం 20-07-2025 పేజీలు : 06 వేల : 05/-

## ప్రపంచంలోనే ఖరీదైన స్కూలు ఏదో తెలుసా....? ఫీజు ఎంతంటే...?



ఈరోజుల్లో చదువు ఖరీదుగా మారిపోతుంది.. ఏడాదికి ఏడాది స్కూల్ ఫీజులు పెరిగిపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. అయితే తమకు ఎంత కష్టం వచ్చినా ఖరీదైన స్కూళ్లలో చదువుపించాలని కొందరు తల్లిదండ్రులు ఆరాటపడుతూ ఉంటారు. ఆయా స్కూళ్లలో చదివితే జీవితంలో స్థిరపడతారని భావిస్తూ ఉంటారు. కానీ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు సైతం నేటి కాలంలో ఐఐటి ర్యాంకులు కొడుతున్నారు. చదువు అనేది విద్యార్థి జ్ఞానంపై ఆధారపడి ఉంటుందని కొందరు ఉపాధ్యాయులు చెబుతూ ఉంటారు. అయినా లక్షల రూపాయలు పోసి తమ పిల్లల భవిష్యత్తు బాగుండాలని చదివిస్తూ ఉంటారు. అయితే లక్షలు కాదు.. కోట్ల రూపాయలు వెచ్చించి చదివించేవారు కూడా ఉన్నారు.. మరి అలా కోట్ల రూపాయల ఫీజు తీసుకునే స్కూల్ ఎక్కడ ఉందో తెలుసా?స్విట్జర్లాండ్ దేశంలోని %×అర్ఙ్వ వావ =శీంఱ% అనే పాఠశాల ప్రపంచంలోని అత్యంత ధనికమైనదిగా గుర్తింపు పొందింది. ఈ పాఠశాలలో చదవాలంటే కోట్ల రూపాయలు హెచ్చించాల్సిందే. ఈ పాఠశాలను 1880లో పాల్ ఏమిలే కార్నిల్ స్థాపించాడు. ఈ పాఠశాల పైనుంచి చూస్తే రిసార్ట్ లాగా కనిపిస్తుంది. చుట్టూ పచ్చని వాతావరణం విద్యార్థులకు ఆహ్లాదాన్ని ఇచ్చే భవనాలు, కచేరి హాల్ వంటివి ఉన్నాయి. అలాగే షూటింగ్ రేంజ్ లు, ప్లేయింగ్ కోసం టెన్నిస్ కోర్టులో వంటివి ఉన్నాయి.ఈ పాఠశాలలో ప్రతి ఏడాది 500 మంది మాత్రమే అడ్మిషన్ పొందేందుకు అవకాశం ఉంది. వీరు కూడా అత్యంత ధనవంతుల పిల్లలు మాత్రమే ఉంటారు. రాజుల కుమారులు, చక్రవర్తుల కుటుంబానికి చెందినవారు మాత్రమే ఇక్కడ చదువుతుంటారు. అందుకే దీనిని 'స్కూల్ ఆఫ్ కింగ్స్' అని అంటారు. ఇక్కడ ఒక్కో విద్యార్థి ఫీజు 1 కోటి11 లక్షల వరకు ఫీజు ఉంటుంది. ఇక్కడ ఇప్పటివరకు స్పెయిన్, ఈజిప్ట్ దేశాలకు చెందిన రాజుల కుమారులు చదువుకున్నారు. ఈ పాఠశాలలో ప్రతి దేశం నుంచి 10 శాతం మాత్రమే అడ్మిషన్ పొందేందుకు అవకాశం ఉంటుంది. వీరు ఈ పాఠశాలలో చేరాలంటే విద్యార్థి చదువు మాత్రమే కాకుండా వారి బ్యాక్ గ్రౌండ్ బాగుండాలి. అంటే ధనవంతుల పిల్లలు అయి ఉండాలి. ఈ స్కూల్లో కేవలం చదువు మాత్రమే కాకుండా మిగతా రంగాల్లో కూడా ప్రత్యేకంగా శిక్షణ ఇస్తారు. అంటే షూటింగ్, ఆర్ట్స్, మ్యూజిక్ ఇలా ఎవరికి ఏది ఇష్టమో అందులో ప్రత్యేకంగా శిక్షణ ఇస్తూ ఉంటారు. 200 మంది ఉపాధ్యాయులు ఇందులో పని చేస్తారు. వీరి పిల్లలు కూడా ఈ పాఠశాలలో చదువుకోవచ్చు. వారికి 30 సీట్లు కేటాయిస్తారు. ప్రస్తుతం ఈ పాఠశాలలో 50 దేశాలకు చెందిన విద్యార్థులు చదువుకుంటున్నారు. ఈ పాఠశాలకు ప్రస్తుతం కిమ్ కోవా సేవిచ్ ప్రధానోపాధ్యాయుడిగా వ్యవహరిస్తున్నాడు. చాలామంది ధనవంతుల పిల్లలను ఇక్కడే చదివిస్తూ ఉంటారు. ఇక్కడ తమ కుమారులను చదివించడం వల్ల భవిష్యత్తు బాగుంటుందని భావిస్తుంటారు. అయితే వీరు తమ విద్యతో తల్లిదండ్రులకు పేరు తీసుకొచ్చే విధంగా జీవితానికి సంబంధించిన ఎన్నో విషయాలను నేర్చుకుంటారు.

## భారత్ ను ఊహించని దెబ్బ కొట్టిన పాక్.. రూ. వందల కోట్లు నష్టం..



ఏప్రిల్ 22 పహల్గాం ఉగ్రదాడి జరిగినప్పటి నుంచి భారత్- పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతూనే ఉన్నాయి. ఉగ్రదాడి అనంతరం భారత్ ఆపరేషన్ సింధూర్ చేపట్టింది.పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ లోని 9 కీలక ఉగ్రస్థావరాలపై క్షిపణులతో విరుచుకుపడింది. భారత్ దెబ్బకు దాదాపు 200 మంది ఉగ్రమూకలు హతం అయినట్లు కేంద్ర రక్షణశాఖ గతంలో పేర్కొంది. అంతేకాక పాకిస్థాన్ ఆర్థిక మూలాలపైనా భారత్ దెబ్బ కొట్టింది. ఇరు దేశాల మధ్య వాణిజ్యం నిలిపివేత, అటారీ-వాఘా బోర్డర్ మూసివేత, సింధూ జలాల పంపిణీ నిలిపివేత, ఇలా కఠిన చర్యలు చేపట్టింది.అయితే భారత్ చేపట్టిన ఆంక్షలకు బదులుగా పాకిస్థాన్ సైతం భారత్ పై ఆంక్షలు విధించింది. వాటిల్లో ప్రధానమైనది పాక్ గగనతలం మూసివేత. భారత్ విమానాలు పాకిస్థాన్ గగనతలం గుండా వెళ్లకుండా ఆ దేశం ఆంక్షలు విధించింది. అయితే తాజాగా ఈ ఆంక్షలను మరికొద్దిరోజుల పాటు పొడిగిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఆగస్టు 24 వరకు ఆ బ్యాన్ ను పొడిగిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. డొమెస్టిక్, మిలిటరీ లేదా ఇతర విమానాలు భారత్ నుంచి పాకిస్థాన్ గగనతలం నుంచి వెళ్లకుండా ఈ నిషేధం విధించింది. ఈ మేరకు పాకిస్థాన్ ఎయిర్ పోర్ట్స్ అథారిటీ కీలక ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు భారత్ కూడా పాకిస్థాన్ విమానాలు భారత గగనతలం గుండా వెళ్లకుండా ఆంక్షలు విధించింది. ఈ ఆంక్షలు జులై 24 వరకు అమల్లో ఉంటాయి. ఆ తర్వాత ఈ నిర్ణయాన్ని పొడిగించే అవకాశం ఉంది. పాకిస్థాన్ పై మొదటిసారిగా భారత్ ఏప్రిల్ 30 న ఆంక్షలు విధించింది. ఏప్రిల్ 22 న జరిగిన పహల్గాం ఉగ్రదాడిలో 26 మంది మృతి చెందిన నేపథ్యంలో భారత్ ఈ నిర్ణయం తీసుకుంది. టైమ్ లైన్ పరిశీలిస్తే.. ఏప్రిల్ 24 న తొలిసారి పాకిస్థాన్ తన గగనతలాన్ని మూసివేసింది. ఆ తర్వాత ఏప్రిల్ 30న భారత్ తన గగనతలాన్ని మూసివేసింది. అప్పటి నుంచి ఇరు దేశాల మధ్య విమాన రాకపోకలు నిలిచిపోయాయి. దౌత్య పరమైన చర్చలు, సమావేశాలు రద్దు అయ్యాయి. మరోవైపు సింధూ జలాల పంపిణీ రద్దును పున సమీక్షించుకోవాలని భారత్ కు పాకిస్థాన్ డిమాండ్ చేస్తోంది. ఈ మేరకు ఇప్పటికే అనేక సార్లు లేఖలు రాసింది. అయితే భారత్ మాత్రం ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ కు గట్టిగా బుద్ధి చెప్పాలని నిర్ణయం తీసుకుంది. ఇక సింధూ నదీజలాల ఒప్పందం 1960లో జరిగింది. భారత్- పాకిస్థాన్ మధ్య ఈ ఒప్పందం జరిగింది.ప్రపంచ బ్యాంకు మధ్యవర్తిత్వంతో భారత్, పాకిస్థాన్ ఈ ఒప్పందంపై 1960 సెప్టెంబరు 19న సంతకాలు చేశాయి. అప్పటి భారత ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ, పాకిస్థాన్ అధ్యక్షుడు ఆయుబ్ ఖాన్ లు ఈ ఒప్పందాలపై సంతకం చేశారు. ఈ ఒప్పందం ప్రకారం సింధు నదీ వ్యవస్థ నుండి 20 శాతం నీటిని భారత్ కు.. మిగిలిన 80శాతం నీటిని పాకిస్థాన్ కు ఇవ్వాలని ఈ ఒప్పందంలో ఉంది.

## భారత్ కు పశ్చిమ దేశాల బిగ్ షాక్... గుజరాత్ రిఫైనరీకి తొలి దెబ్బ..!



అంతర్జాతీయంగా వేగంగా మారుతున్న పరిణామాలు భారత్ కు తలనొప్పిగా మారాయి. గతంలో అలీన విధానం పేరుతో అన్ని దేశాలతో తటస్థ సంబంధాలు నడిపిన భారత్.. గత కొన్నేళ్లుగా తీసుకుంటున్న నిర్ణయాలు చర్చనీయాంశమవుతున్నాయి.అయినా కేంద్రం వాటి విషయంలో వెనక్కి తగ్గడం లేదు. దీంతో పశ్చిమ దేశాలు భారత్ పై కన్నెర్ర చేస్తున్నాయి. ఓవైపు ట్రంప్ సుంకాల పెంపుతో బెదిరింపులకు దిగుతుండగా.. మరోవైపు నాటో ఆంక్షలు విధిస్తామని హెచ్చరికలు చేస్తోంది. ఇదే క్రమంలో ఐరోపా యూనియన్ భారత్ కు తొలి షాక్ ఇచ్చింది.ఉక్రెయిన్ పై సుదీర్ఘ కాలం యుద్ధం చేస్తూ తలనొప్పిగా మారిన రష్యా దూకుడుకు కళ్లెం వేసే దిశగా పశ్చిమ దేశాలు ఈ మధ్య ప్రయత్నాలు ముమ్మరం చేశాయి. రష్యాకు వ్యతిరేకంగా ఉక్రెయిన్ కు అండగా నిలుస్తూ తమ ఆర్థిక వ్యవస్థలను కుప్పకూల్చుకోవడం ఇష్టం లేని ఆయా దేశాలు ఇప్పుడు వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకుంటున్నాయి. ఇందులో భాగంగా రష్యాకు సహకరిస్తున్న భారత్, చైనా, బ్రెజిల్ వంటి దేశాలపై ఆంక్షలు తప్పవని తాజాగా నాటో హెచ్చరించింది. అంతకు ముందే ఆయా దేశాలపై 100 శాతం సుంకాలు విధిస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా ప్రకటించారు.తాజాగా నాటో భాగమైన ఐరోపా సమాఖ్య గుజరాత్ లో ఉన్న నయారా చమురు శుద్ధి కర్మాగారంపై ఆంక్షలు విధిస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. రష్యా దూకుడుకు కళ్లెం వేసే లక్ష్యంతో యూరోపియన్ యూనియన్ నిన్న రష్యన్ చమురు ఎగుమతులపై ఆంక్షలు ప్రకటించింది. దీంతో రష్యా నుంచి చమురు కొంటున్న గుజరాత్‌లోని వాడినార్‌లో ఉన్న నయారా చమురు శుద్ధి కర్మాగారం పశ్చిమ దేశాల ఆంక్షల పరిధిలోకి వచ్చినట్లయింది. దీంతో ఈ కర్మాగారానికి ఇక పశ్చిమ దేశాల సాయం అందకపోవచ్చని భావిస్తున్నారు.ఈయూ చర్యపై కేంద్రం సీరియస్ గా స్పందించింది. తమపై ఏకపక్ష చర్యల్ని ఆమోదించబోమని విదేశాంగశాఖ తెలిపింది. తమది బాధ్యతాయుత దేశమని, తమ చట్టపరమైన బాధ్యతలకు పూర్తిగా కట్టుబడి ఉన్నామని వెల్లడించింది. ఇంధన భద్రతపై ద్వంద్వ ప్రమాణాలను అంగీకరించలేమని కూడా తేల్చేసింది. భారత ప్రభుత్వం తన పౌరుల ప్రాథమిక అవసరాలను తీర్చడానికి ఇంధన భద్రతను అందించడం అత్యంత ముఖ్యమైన బాధ్యతగా భావిస్తుందని పేర్కొంది. ముఖ్యంగా ఇంధన వాణిజ్యం విషయానికి వస్తే ద్వంద్వ ప్రమాణాలు ఉండకూడదని విదేశాంగశాఖ ప్రతినిధి రణ్ ధీర్ జైశ్వాల్ తెలిపారు.ఈయూ ఆంక్షల ప్రభావంతో బ్యారెల్ కు 60 డాలర్లుగా ఉన్న రష్యా చమురు ధర పెరిగే అవకాశముంది. అలాగే జీ7 లో సభ్యులు కాని దేశాలు రష్యా చమురు తీసుకోవడానికి పశ్చిమ దేశాల షిప్పింగ్, ఇతర సేవల్ని వాడుకోవడానికి అవకాశం ఉండదు. అలాగే రష్యా నుంచి భారత్ కు చమురు తెచ్చే నౌకల్ని బ్లాక్ లిస్ట్ చేయడం వల్ల రవాణా పరిమాణాల్లో మార్పులు ఉంటాయి. మరోవైపు గుజరాత్ లోని నయారా రిఫైనరీపై ఆంక్షల వెనుక అందులో 49 శాతం భాగస్వామిగా ఉన్న రష్యా సంస్థ రోస్నెఫ్ట్ ను దెబ్బతీయడం ప్రధాన కారణం.

## ది వాల్ స్ట్రీట్ జర్నల్, రాయిటర్స్‌లకు ఇండియన్ పైలట్స్ లీగల్ నోటీసు

**హైదరాబాద్:** అహ్మదాబాద్ విమానం ప్రమాదం దేశాన్ని కుదిపేసిన విషయం తెలిసిందే. టేకాప్ అయిన కొన్ని సెకన్ల లోపే మెడికో హాస్టల్స్ భవనంపై ఎయిరిండియా విమానం కుప్పకూలిపోయింది. ఈ ప్రమాదంలో 241 ప్రయాణికులు చనిపోగా..మెడికల్ విద్యార్థులు పలువురు మరణించారు.ఈ దుర్ఘటనపై కాక్‌పిట్ వాయిస్ రికార్డింగ్‌లో.. పైలట్‌ల్లో ఒకరు మరొకరిని ఎందుకు కట్-ఆఫ్ చేశావని అడుగుతున్నట్లు వినబడింది. మరొక పైలట్ తాను అలా చేయలేదని ప్రతిస్పందించాడని ప్రాథమక నివేదిక తెలిపింది.ఈ రిపోర్టుపై పైలట్ల సంఘాలు భగ్గుమన్నాయి. అదే విధంగా అంతర్జాతీయ మీడియా కథనాలను కూడా తీవ్రంగా ఖండించాయి.తాజాగా అంతర్జాతీయ మీడియా క్షమాపణ చెప్పాలని యూనియన్లు కోరారు. ఈ మేరకు ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ పైలట్స్ (%ఖీ×ూ%) ది వాల్ స్ట్రీట్ జర్నల్, రాయిటర్స్‌లకు లీగల్ నోటీసు జారీ చేసింది.పాశ్చాత్య మీడియాతో ప్రాథమిక నివేదికను తప్పుగా అర్థం చేసుకుందని పైలట్ సంఘాలు ధ్వజమెత్తాయి. ఇదిలా ఉంటే మీడియా కథనాలను అమెరికా దర్యాప్తు సంస్థ ఎన్‌టీఎస్‌బీ కూడా తీవ్రంగా ఖండించింది. ఊహాజనిత కథనాలు ప్రసారం చేస్తున్నారంటూ కొట్టిపారేసింది.జూన్ 12న అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ఎయిరిండియా విమానం లండన్‌కు బయల్దేరింది. టేకాఫ్ అయిన కొన్ని సెకన్లకే విమానం సమీపంలోని హాస్టల్‌పై కూలిపోయింది. ఒక్కరు మినహా 241 మంది చనిపోయారు. హాస్టల్‌లో మెడికోలు కూడా చనిపోయారు. ఇలా మొత్తం 271 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల కుటుంబాలకు ఎయిరిండియా రూ.కోటి పరిహారం అందించింది.

TEL:T/TG/2024/0814
మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
MANA VELUGU TELUGU DAILY



# రేవంత్ తెలంగాణ హక్కులు కాలరాస్తున్నడు

**- ఇలాంటి నాన్ సీరియస్ ముఖ్యమంత్రి రాజీనామా చెయ్యాలే**
**- ఢిల్లీ మీటింగ్ లో మొదట చర్చించిందే బనకచర్ల మీద**
**- గోదావరి జలాలను చంద్రబాబుకు గిఫ్ట్ గా ఇచ్చిండు**
**- బనకచర్ల, బీసీ రిజర్వేషన్ల మీద ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలి**
**- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**



**హైదరాబాద్ :** సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ హక్కులను కాలరాస్తున్నాడని.. ముఖ్యమంత్రి, ఇరిగేషన్ మంత్రి గోదావరి నీళ్లను చంద్రబాబు గిఫ్ట్ గా ఇచ్చారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. గురువారం బంజారాహిల్స్ లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ, ఢిల్లీ మీటింగ్ లో బనకచర్లపై అసలు చర్చే జరగలేదని రేవంత్ రెడ్డి బుకాయించారని అన్నారు. ఢిల్లీ మీటింగ్ లో మొదట చర్చ జరిగిందే బనకచర్ల మీద అని తనకు స్పష్టమైన సమాచారం ఉందన్నారు. రేవంత్ రెడ్డి నాన్ సీరియస్ ముఖ్యమంత్రి అని, తెలంగాణ హక్కులను కాలరాస్తోన్న ఆయనకు పదవిలో కొనసాగే అర్హత లేదన్నారు. వెంటనే రేవంత్ సీఎం పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. తన స్కూల్ బీజేపీ, కాలేజీ టీడీపీ, ఉద్యోగం కాంగ్రెస్ లో అని సీఎం చెప్తుంటారని.. ఇంకా కాలేజీలోనే ఉన్నాననుకొని చంద్రబాబుకు గోదావరి నీళ్లను కట్టబెట్టారని కవిత ఈ సందర్భంగా అన్నారు. ఢిల్లీ మీటింగ్ లో శాలువాలు కప్పుకొని సన్మానం చేయించుకొని రేవంత్ రెడ్డి బలికా బక్రా అయ్యారని.. ఆయన ఏం అయినా నష్టం లేదు కాని ఇక్కడ బలి అయ్యేది తెలంగాణ ప్రయోజనాలని ఆందోళన వ్యక్తం చేశారు. ఢిల్లీ మీటింగ్ లో నాలుగు విజయాలు సాధించానని రేవంత్ చెప్పుకుంటున్నారని.. అందులో ఏ ఒక్క అంశం కూడా కొత్తది కాదన్న విషయం గుర్తు పెట్టుకోవాలన్నారు. టెలిమెట్రీ స్టేషన్లు ఇదివరకే ఉన్నాయని.. కేఆర్ఎంబీ ఏపీలో ఉండాలన్నది విభజన చట్టంలోనే ఉందని గుర్తు చేశారు. తెలంగాణ ప్రజల హక్కులను రేవంత్ రెడ్డి చంద్రబాబు కాళ్ల దగ్గర తాకట్టు పెట్టారని అన్నారు. బనకచర్ల ప్రాజెక్టుతో ఏపీ ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదన్నారు. తెలంగాణలోని తుపాకులగూడెం నుంచి నదుల అనుసంధానం చేపడితే రెండు రాష్ట్రాలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. మేఘా ఇంజనీరింగ్ కంపెనీ ఇచ్చే కమీషన్ల కోసమే రేవంత్ రెడ్డి ఈ ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని అన్నారు. చంద్రబాబుకు రేవంత్ సద్దిమోస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ జాగృతి పక్షాన న్యాయపోరాటం చేసి బనకచర్లను ఆపితీరుతామన్నారు. బనకచర్లపై చర్చించేందుకు ఢిల్లీకే వెళ్లనని చెప్పిన రేవంత్ రెడ్డి.. కేంద్ర మంత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్ అఫీషియల్ మీటింగ్ కు ఎందుకు వెళ్లారని ప్రశ్నించారు. చంద్రబాబు ఎజెండాలో భాగంగానే రేవంత్ ఢిల్లీ పర్యటనకు వెళ్లారని అన్నారు. ఒకవేళ ప్రభుత్వం బనకచర్లపై సరైన రీతిలో చర్యలు తీసుకోకుంటే కలిసివచ్చే పక్షాలతో ఢిల్లీలో పోరాటం చేస్తామన్నారు. ఈనెల 21 నుంచి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమవుతున్నాయని.. బనకచర్లతో పాటు బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు.కొప్పుల ఈశ్వర్ స్వయంగా బొగ్గుగని కార్మికుడని, ఆయనకు టీబీజీకేఎస్ బాధ్యతలు అప్పగించడాన్ని స్వాగతిస్తున్నానని అన్నారు. ఒక ఎమ్మెల్సీని జనాభా లెక్కల నుంచి తీసేశానని.. ఆయన ఎవరో తనకు తెలియదన్నారు. ఆయన గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిదన్నారు.

# అన్నదాత కోసం మరో కేంద్ర పథకం

**న్యూఢిల్లీ :** కేంద్ర క్యాబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. 'పీఎం ధన్ ధాన్య కృషి యోజన'కు ఆమోదం తెలిపింది. వ్యవసాయ, అనుబంధ రంగాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఏటా రూ. 24 వేల కోట్ల వ్యయంతో దేశ వ్యాప్తంగా 100 జిల్లాల్లో ఈ ప్రోగ్రామ్‌ని అమలు చేయనున్నారు. 202526 నుంచి ఆరేళ్ల కాలానికి 100 జిల్లాలను కవర్ చేసేలా దీన్ని చేపట్టనున్నారు. అలాగే పునరుత్పాదక ఇంధనంలో ఎన్‌టీపీసీకి రూ. 20 వేల కోట్ల పెట్టుబడులకు క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అలాగే రోదసీలో 18 రోజులు గడిపి అనేక ప్రయోగాలను నిర్వహించి విజయవంతంగా భూమికి తిరిగి వచ్చిన వ్యోమగామి శుభాంశు శుక్లాను అభినందిస్తూ క్యాబినెట్ తీర్మానం చేసింది. కేంద్ర క్యాబినెట్ నిర్ణయాలను కేంద్ర సమాచార ఐటీశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. వ్యవసాయ రంగంలో ఉత్పాదకతను పెంచడం, పంటల్లో వైవిధ్యీకరణ , స్థిరమైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం, పంటకోత తర్వాత గ్రామస్థాయిల్లో దిగుబడులను నిల్వ చేసేందుకు గోదాముల సదుపాయం, నీటిపారుదల సౌకర్యాలను మెరుగుపరచడం, రుణ లభ్యతను సులభతరం చేయడమే లక్ష్యంగా పీఎం ధన్‌ధాన్య కృషి యోజనను రూపొందించారు. ఈ కార్యక్రమం కోసం ఏటా రూ. 24 వేల కోట్ల వ్యయం చేయనున్నారు. మొత్తం 11 శాఖల్లో 36 పథకాలు , రాష్ట్రం లోని ఇతర పథకాలు, ప్రైవేటు రంగంతో స్థానిక భాగస్వామ్యం ద్వారా దీన్ని అమలు చేయనున్నారు. ఉత్పాదకత తక్కువగా ఉండటం, అన్ని రుతువుల్లోనూ పంట సాగుబడి చేయకపోవడం , రుణ లభ్యత అత్యంత తక్కువగా ఉండటం అనే మూడు కీలక సూచికల ఆధారంగా 100 జిల్లాలను గుర్తిస్తారు. ఈ పథకం సమర్థవంతంగా అమలు జరిగేలా పర్యవేక్షించేందుకు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేయనున్నారు. ప్రతిధన్‌ధాన్య జిల్లాలో ఈ పథకం పురోగతిని 117 పెర్ఫార్మెన్స్ ఇండికేటర్ల ద్వారా పర్యవేక్షిస్తారు. దీని ద్వారా ఏటా 1.7 కోట్ల మంది రైతులకు ప్రయోజనం కలిగే అవకాశం ఉన్నట్టు అంచనా.

# రౌడీషీటర్ హత్యకేసులో బిజెపి ఎమ్ఎల్ఏ అరెస్టు





**బెంగళూరు :** మంగళవారం రాత్రి భారతీనగర్‌లో రౌడీషీటర్ శివప్రకాష్ అలియాస్ బిక్లుశివును కారులో వచ్చిన ఆగంతకులు హత్య చేశారు. శివప్రకాష్ తల్లి ఎదుటే ఈ హత్య జరిగింది. మృతుడి తల్లి ఫిర్యాదుపై బీజేపీ ఎమ్ఎల్ఏ, మాజీ మంత్రి భారతి బసవరాజ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. శివప్రకాష్ తల్లి విజయలక్ష్మి తన ఫిర్యాదులో ఎనిమిది నుంచి తొమ్మిది మంది ఇనుపరాడ్లతో తన కుమారుడిని చావ బాదారని, శివప్రకాష్ స్నేహితుడు అడ్డుకోవడానికి ప్రయత్నించగా అతడిపై కూడా దాడి చేశారని ఆరోపించింది. తాను గట్టిగా అరవగానే చుట్టూ ఉన్న జనం వచ్చారని,హంతకులు తెల్లని స్కార్పియో వాహనం, టూవీలర్‌పై పరారయ్యారని పేర్కొంది. వారిని చూస్తే తాను గుర్తు పడతానని ఆమె పోలీసులకు చెప్పింది. డిజిపి డి దేవరాజ్, జాయింట్ కమిషనర్ రమేష్ బనోథ్, సంఘటన ప్రదేశాన్ని పరిశీలించారు. నిందితులు బసవరాజ్‌తోపాటు జగదీష్ , కిరన్, విమల్ , అనిల్ తదితరులపై పోలీసులు కేసు నమోదు చేశారు.బసవరాజ్‌ను ఎఫ్ఐఆర్‌లో ఐదో నిందితునిగా నమోదు చేశారు. ఫిబ్రవరి 11న కిటానూర్ లోని శివప్రకాష్ ఆస్తిని జగదీష్, కిరణ్ ఆక్రమించుకున్నారు. అక్కడ ఉన్న ఇద్దరు మహిళా సెక్యూరిటీ గార్డులను తరిమికొట్టారు. నిందితులు తన కుమారుడికి ఫోన్ చేసి బెదిరించేవారని విజయలక్ష్మి ఆరోపించింది.

# చైనా పర్యటనకు ప్రధాని మోడీ...!



**న్యూఢిల్లీ:** ప్రధాని నరేంద్ర మోడీ ఆగస్టులో చైనాకు వెళ్లనున్నారు. ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 1 వరకూ చైనాలోని టియాంజిన్‌లో జరిగే షాంఘై సహకార సంస్థ(ఎస్‌సిఒ) సదస్సులో భారతదేశం తరఫున ప్రధాని మోడీ హాజరయ్యే అవకాశం ఉంది. రష్యా అధినేత పుతిన్ ఇతర ప్రముఖ నేతలు హాజరయ్యే సమ్మిట్‌లో భారత ప్రధాని ప్రాతినిధ్యం కీలక పరిణామం కానుంది. 2019 తరువాత మోడీ చైనాకు వెళ్లడం ఇదే తొలిసారి అవుతుంది. 20 దేశాల నేతలు పాల్గొనే సదస్సు నేపథ్యంలోనే భారత్ చైనా ద్వైపాక్షిక సంబంధాల విషయం కూడా ప్రస్తావనకు వచ్చే వీలుంది. గల్వాన్ లోయ వివాదం ఇప్పుడు దలైలామా ఉదంతం ఇతర విషయాల దశలో ప్రధాని మోడీ చైనా పర్యటనకు వెళ్లడం కీలక పరిణామమే కానుంది. ప్రస్తుత అంతర్జాతీయ పరిణామాలు, ఉద్రిక్తతలు, ట్రంప్ సుంకాల మోతల దశలో షాంఘై సదస్సు కీలక అంతర్జాతీయ స్థాయి సమ్మేళనం అవుతుందని భావిస్తున్నారు. ప్రత్యేకించి ఆసియాలో పరస్పర సహకారం దిశలో చైనా బీ భారత్‌లు ముందుకు సాగేందుకు కూడా ఈ సమ్మిట్ ఓ వేదిక అవుతుందని భారత దౌత్యవర్గాలు విశ్లేషించాయి. చైనా పర్యటనకు ముందు ప్రధాని మోడీ జపాన్‌లో పర్యటిస్తారు. ఆగస్టులోనే ఈ పర్యటన ఉంది. ఆసియా దౌత్య రంగంలో ప్రధాని మోడీ చైనా జపాన్ పర్యటన పట్ల అంతర్జాతీయ ఆసక్తి ఏర్పడింది.

# అలస్కాలో భారీ భూకంపం..

అలస్కా రాష్ట్రంలోని ఆలూషియన్ ద్వీపకల్పం సమీపంలో భారీ భూకంపం సంభవించింది. దీని తీవ్రత రిక్టర్ స్కేలుపై 7.3 నమోదైనట్లు యుఎస్ జియోలాజికల్ సర్వే తెలిపింది. ఈ భూకంప కేంద్రం శాండ్ పాయింట్‌కు దక్షిణంగా 54 మైళ్ల (87 కిలోమీటర్లు) దూరంలో.. ఎపిసెంటర్ 12.5 నుండి 20.1 కిలోమీటర్ల లోతులో ఉన్నట్లు యుఎస్ జియోలాజికల్ సర్వే తెలిపింది. ఈ భారీ భూకంపం సంభవించిన వెంటనే, దక్షిణ అలస్కా, అలస్కా ద్వీపకల్పంలోని కోడియాక్, కోల్డ్ బే, హెూమర్ వంటి ప్రాంతాలకు సునామీ హెచ్చరిక జారీ చేశారు. ఈ హెచ్చరిక 700 మైళ్ల సుదీర్ఘ తీరప్రాంతంలో, కెన్నెడీ ఎంట్రన్స్ (హెూమర్‌కు 40 మైళ్ల దక్షిణపశ్చిమం) నుండి యునిమాక్ పాస్ (ఉనలస్కాకు 80 మైళ్ల ఈశాన్యం) వరకు కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. నేషనల్ సునామీ వార్నింగ్ సెంటర్ ఈ హెచ్చరికను కొన్ని గంటల తర్వాత సునామీ అడ్వైజరీగా డౌన్‌గ్రేడ్ చేసింది. ఆ తర్వాత సుమారు 2:43 %ఏవీ% స్థానిక సమయంలో హెచ్చరికను పూర్తిగా రద్దు చేసినట్లు తెలుస్తుంది. అయితే ఈ భారీ భూకంపం ధాటికి పెద్ద ఎత్తున కుదుపులు రాగా.. స్థానికంగా ఉన్న ప్రజలు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. వెంటనే ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీసినట్టు తెలుస్తుండగా.. ఈ భారీ భూకంపం ప్రభావంపై ఎటువంటి సమాచారం అందుబాటులోకి రాలేదు.

# గాజాలో ఆహార కేంద్రం వద్ద తొక్కిసలాట

దక్షిణ గాజాలో జీహెచ్ఎఫ్ ఆహారం పంపిణీ చేస్తున్న కేంద్రాల వద్ద తాజాగా జరిగిన మారణహెూమంలో 21మంది పాలస్తీనియన్లు మరణించారు. వీరిలో చాలామంది తొక్కిసలాటలోనే చనిపోయినట్టు తెలుస్తోంది. ఖాన్ యూనిస్ నగరంలోని రేషన్ సెంటర్ వద్ద బుధవారం ఉదయం ఈ సంఘటన చోటు చేసుకుంది. సాయుధులైన ఆందోళనకారులే ఈ సంఘటనకు బాధ్యులని జీహెచ్ఎఫ్ చేసిన ఆరోపణలను గాజా ఆరోగ్య శాఖ తీవ్రంగా ఖండించింది. జీహెచ్ఎఫ్ కేంద్రం వద్ద బుధవారం 21మంది పాలస్తీనియన్లు మృతిచెందగా, వారిలో తొక్కిసలాట కారణంగా 15మంది చనిపోయారని,, ఆహారం కోసం వచ్చిన వారిపై బాష్పవాయు గోళాలను ప్రయోగించడంతో ఊపిరాడక ఉక్కిరిబిక్కిరై మరికొంతమంది చనిపోయారని గాజా ఆరోగ్య శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. మొదటిసారిగా ఆహార పంపిణీ కేంద్రాల వద్ద తొక్కిసలాటలో ఊపిరాడక మరణాలు సంభవించాయని ఆ ప్రకటన పేర్కొంది. అక్కడున్న గుంపుపై బాష్పవాయు గోళాలను ప్రయోగించడం తాము చూసినట్టు ప్రత్యక్ష సాక్షి తెలిపారు. దీంతో ఒక్కసారిగా గందరగోళ పరిస్థితులు నెలకొని తొక్కిసలాటకు దారితీసిందని చెప్పారు. ఆహారం కోసం సుదూర ప్రాంతాల నుంచి వ్యయ ప్రయాసలకోర్చి బాధితులు వచ్చారని, వారు వచ్చిన తర్వాత ఆహార కేంద్రం ప్రధాన గేటు కూడా మూసివేశారని, అది కూడా కొంత కారణమైందని నాజర్ ఆస్పత్రి వర్గాలు తెలిపాయి.

# జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్ర హెూదా కల్పించాలి

## మోడీకి ఖర్గే, రాహుల్ విజ్ఞప్తి



**న్యూఢిల్లీ :** జమ్మూ కశ్మీర్‌కు పూర్తి స్థాయి రాష్ట్ర హెూదా కల్పించాలని కాంగ్రెస్ నాయకులు మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోడీకి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఓ లేఖ పంపించారు. ఇది హెూదా పునరుద్ధరణే అవుతుందని వివరించారు. 21 నుంచి ఆరంభమమయ్యే పార్లమెంట్ వర్షాకాల సమావేశాలలోనే కేంద్ర ప్రభుత్వం స్పందించాల్సి ఉంది. జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్ర హెూదాసంపూర్ణ స్థాయిలో దక్కేలా చేసేందుకు తగు బిల్లు తీసుకువచ్చి, చట్టం రూపొందించాలని ఈ లేఖలో వీరిరువురు తెలిపారు. రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా ఖర్గే, లోక్‌సభలో విపక్ష నేతగా రాహుల్ ఉన్నారు. బుధవారం వారు పంపించిన లేఖ రాజకీయ వర్గాలలో ప్రాధాన్యతను సంతరించుకుంది. ఆర్టికల్ 370 రద్దు తరువాత జెకె స్వరూపం మారింది. కేంద్ర పాలిత ప్రాంతం అయింది. కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాల్సి ఉంది. లడఖ్‌ను రాజ్యాంగంలోని ఆరవ షెడ్యూల్‌లో చేర్చాలని కూడా ఈ లేఖలో తెలిపారు. ప్రధాని మోడీ ఈ విషయాలలో స్పందించాల్సి ఉందన్నారు. గడిచిన ఐదేళ్లుగా జమ్మూ కశ్మీర్ ప్రజలకు రాష్ట్ర హెూదా లేకుండా పోయింది. అక్కడి జనం ఆకాంక్షలకు అనుగుణంగా కేంద్రం స్పందించాల్సి ఉందని, జనాభిప్రాయం మేరకు ఇందుకోసం చట్టం తీసుకురావడమే ప్రధాన అంశం అవుతుందని తెలిపారు. జమ్మూకశ్మీరీల డిమాండ్‌లో నిజాయితీ ఉంది. పైగా రాష్ట్రహెూదా చట్టబద్ధం. వారి రాజ్యాంగ , ప్రజాస్వామిక హక్కుగా రాష్ట్ర హెూదా ఉందని తెలిపారు. గతంలో కేంద్ర పాలిత ప్రాంతాలకు రాష్ట్రాల హెూదా కట్టబెట్టిన సందర్భాలు ఉన్నాయి. జమ్మూ కశ్మీర్ విషయంలో ఇందుకు విరుద్ధంగా జరిగిందిం. స్వాతంత్ర్య భారతదేశంలో తొలిసారిగా ఓ ప్రాంతం రాష్ట్రప్రతిపత్తిని కుదించి కేంద్ర పాలిత ప్రాంతం (యుటి) చేసేశారని విమర్శించారు. ప్రధాని మోడీ పలు సార్లు రాష్ట్ర హెూదా కల్పించడం జరుగుతుందని చెప్పారని, 2024 మే 19న భువనేశ్వర్‌లో జరిగిన సభలో ఈ రాష్ట్ర హెూదా కల్పిస్తామని చెప్పారని, దీనిని తాము గుర్తు చేస్తున్నామని లేఖలో తెలిపారు.

# హత్య కేసును ఛేదించిన పోలీసులు

## - ముగ్గురు నిందితులు అరెస్ట్

## - వివరాలు వెల్లడించిన..డిఎస్పి రఘు చందర్



**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) జులై 19 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ పోలీస్ స్టేషన్ లో జగిత్యాల డిఎస్పి రఘు చందర్ శనివారం రోజున విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.వెల్గటూర్ మండలంలోని కొటిలింగాల రోడ్డు పై పాత వైన్స్ షాప్ వెనుకవైపున ఒక యువకుడు.నరికి చంపబడిన ఘటన చోటు చేసుకుంది. మృతుడు సల్లూరి మల్లేశ్ (26)నెతకాని కులానికి.చెందినవాడు కిషన్ రావుపేట గ్రామం వెల్గటూర్ మండలం నివాసి.మృతుడు నిందితుడు నైనాల రాజిరెడ్డి (1) రాజయ్య కుమార్తెను ప్రేమ పేరుతో గత కొంతకాలంగా వేధించేవాడని, ఆమెను ప్రేమించకపోతే, మార్ఫ్ చేసిన ఫొటోలు సోషల్ మీడియాలో పెడతానంటూ బెదిరించేవాడని, ఆమె ఎక్కడికైనా వెళ్ళినా వెంబడించేవాడని నిందితులు ఆమె తరఫున వెల్గటూర్ పోలీస్ స్టేషన్ లో గతంలో పలు కేసులు పెట్టారు.మృతుడి పై రౌడీషీట్ కూడా నిర్వహణలో ఉంది పేర్కొన్నారు. అదే సమయంలో మృతుడు కూడా.A2లపై కేసు.పెట్టగా A2 లు రిమాండ్ కు వెళ్లి వచ్చినారు. అలాగే 2022 సం. నుండి వీరి ఇరువురి మధ్య అదే విషయంలో గొడవలు జరుగుచున్నవి వెల్లడించారు.ఈ నేపథ్యంలో, 17.07.2025 మృతుడు %రూ%1 ఇంటికి వెళ్లి, అతని కుమార్తె ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో బెదిరించి. తనతో రావాలని బలవంతంగా ప్రయత్నించాడు.ఆమె నిరాకరించగా,ఇంటి పై రాళ్లు విసిరాడు.వెంటనే ఆమె తండ్రి A1 కు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చింది అని అన్నారు. అప్పటికి లక్షేట్ పేట్ లో ఆటో నడుపుతూ ఉండగా.అతను తిరిగి ఇంటికి వచ్చి.తన తమ్ముడు A2 (నైనాల మల్లారెడ్డి)కు విషయం చెప్పాడు. A2 తన స్నేహితుడు -చింతల హరీష్ (A3) ను కోత్తపల్లి రోడ్డులో ఎక్కించుకొని ఇద్దరూ కలిసి కిషన్ రావుపేట వచ్చారు.అక్కడ ముగ్గురు కలిసి మొదట మృతుడిపై ఫిర్యాదు చేయాలని పోలీస్ స్టేషన్ కు వెళ్లాలని నిర్ణయించుకున్నారు.A1 తన కుమార్తెను మరియు పాత కేసుల డాక్యుమెంట్స్ తీసుకురావాలని చెప్పి వెనుకాల ఆటోలో వెళ్ళినాడు. A2. A3 వెల్గటూర్ బైపాస్ రోడ్డుకు చేరుకున్నప్పుడు మృతుడు బైక్ పై వెళ్లేది చూసి అతన్ని ఆపి కొట్టడం ప్రారంభించారు. ఈ విషయం A1 కు కాల్ చేసి చెప్పారు.A1 తన ఇంట్లో నుండి బయలుదేరి అక్కడికి చేరుకుని మృతుడిపై దాడి చేశాడు.ఆ సమయంలో కొంతమంది స్థానికులు కూడా వచ్చి వారిని శాంతింపజేసే ప్రయత్నం చేశారు. పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లాలని సూచించారు. దీంతో పోలీస్ స్టేషన్ కు తీసుకేల్తున్నట్లు చెప్పి A2. A3లు మృతుడిని బలవంతంగా A1 ఆటోలో వెనక కూర్చోబెట్టి, తేసుకుపోయినారు.అయితే ముందుగానే వేసుకున్న ప్రణాళిక ప్రకారం,వారు పోలీస్ స్టేషన్ కు కాకుండా, కొటిలింగాల రోడ్డులోని పాత వైన్స్ షాప్ వెనుకకి ఆటో మళ్లించి A1 తన దగ్గర ఉన్న కత్తితో మృతుడిని పొడవడం ప్రారంభించాడు.ఈ దాడిలో A3 కి కూడా చేతి పై గాయం అయింది.అనంతరం మృతుడిని ఆటో నుండి లాగి బయటికి తెచ్చి నిర్దాక్షిణ్యంగా కత్తితో పొడిచి హత్య చేశారు అని వెల్లడించారు.మృతుడు మృతి చెందినట్లు నిర్ధారించిన తరువాత,వారు అక్కడినుండి పారిపోయారు.శనివారం రోజున నిందితులు A1 A2 A3 లను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి హత్యకు ఉపయోగించిన కత్తి, ఆటో, రక్తపు బట్టలు, సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకోనవైనది. నిందితులను రిమాండ్ కు తరలిస్తున్నట్టు వెల్లడించారు. ఇట్టి నేరస్తులను పట్టుకొనుటలో పాల్గొన్న ధర్మపురి సిఐ రాం నరసింహారెడ్డి వెల్గటూర్ ఎస్సై ఉమాసాగర్ ఏఎస్ఐ లు సూర్య నారాయణ రాజ్ రాజేశం హెడ్ కానిస్టేబుల్ హర్ష రాజు కానిస్టేబుల్ పూర్ణ సాయి రత్న సాగర్ రాజేష్ లక్ష్మణ్ పాల్గొన్నారు.

# ఈనెల 27న పద్మశ్రీ మందకృష్ణ మాదిగ రాక




**జగిత్యాల (మన వెలుగు) జూలై 19 :** ఈనెల 27న జగిత్యాల జిల్లా కేంద్రం లో జరిగే వికలాంగుల, వృద్ధుల, వితంతువుల, ఒంటరి మహిళల ఆసరా పింఛన్ల పెంపు కొరకు తలపెట్టిన సన్నాహక సదస్సును విజయవంతం చేద్దాం.ఈరోజు జగిత్యాల జిల్లా కేంద్రంలో దివ్యాంగుల జిల్లా అధ్యక్షులు లంక దాసరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో దివ్యాంగుల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ యొక్క సమావేశానికి ముఖ్య అతిథులుగా దివ్యాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు ఉమ్మడి కరీంనగర్ దివ్యాంగుల ఇంచార్జ్ గోపాల్ రావు పాల్గొని దివ్యాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా నూతన కమిటీని ఎన్నుకొని అనంతరం వారు మాట్లాడుతూ... తెలంగాణలోని వికలాంగుల, వృద్ధుల, వితంతువుల, ఒంటరి మహిళల , నరముల బలహీనత కలిగిన వారందరికీ ఆసరా పింఛన్లు పెంపుదల చేయాలని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో జరుగుతున్న ఈ ఉద్యమంలో భాగంగా లిఆగస్టు 13న హైదరాబాదులోనిర్వహించి తలపెట్టిన వికలాంగుల, వృద్ధుల, వితంతువుల, ఒంటరి మహిళల ఆసరా పెన్షన్ల పెంపు.బహిరంగ సభను విజయవంతం చేయడంలో భాగంగా జిల్లాల వారీగా జరుగుతున్న సన్నాహ సదస్సుల్లో భాగంగా ఈనెల 27.నజగిత్యాల జరిగే సభను విజయవంతం.వారి కోరారు.జగిత్యాల జిల్లా విహెచ్పిఎస్ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.వి హెచ్పీఎస్ జిల్లా అధ్యక్షులుగా లంక దాసరి శ్రీనివాస్వి హెచ్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు అజ్గర్ అహ్మద్ ఖాన్ సామల ప్రసాద్. జిల్లా ప్రధాన కార్యదర్శి. గౌలిశెట్టి చంద్రశేఖర్ జగిత్యాల నియోజకవర్గం అధ్యక్షులు గుడిసెల గంగాధర్ గొల్లపెల్లి మండల అధ్యక్షులు సంజీవ్ జగిత్యాల రూరల్. వి హెచ్పీఎస్ మండల అధ్యక్షుడు బాసెట్టిరాజేష్. జగిత్యాల %ఎన్నూ% పట్టణ.ఇంచార్జి లు నక్క లక్ష్మణ్ సంగెపు ముత్తు ధర్మపురి.మండల %ఎన్నూ% ఇంచార్జి జక్కుల మల్లేశం నూతన కమిటీ ఎన్నికల పాల్గొన్న వారు మహిళా విభాగం.రాష్ట్ర నాయకురాలు శ నిగారపు.కాంతక్క మాదిగ దుమల గంగారాం మాదిగ %మీర్రా% జగిత్యాల జిల్లా అధ్యక్షులు బెజ్జం సతీష్ మాదిగ %మీర్రా% జిల్లా అధికార ప్రతినిధి ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు బోనగిరి కిషన్ మాదిగ ఎంఎస్పి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్ పెల్లి లక్ష్మణ్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మొకినాపెల్లి సతీష్ మాదిగ ధర్మపురి నియోజకవర్గ ఇన్చార్జి చిర్ర లక్ష్మణ్ మాదిగ జగిత్యాల నియోజకవర్గం ఇన్చార్జి బొల్లారం దివాకర్ మాదిగ కో ఇన్చార్జి జగిత్యాల నియోజకవర్గం కో కన్వీనర్ పోడేటి సునీల్ మాదిగ జగిత్యాల అర్బన్ మండల అధ్యక్షులు బాపూరపు గంగన్న మాదిగ నక్క సతీష్ మాదిగ మరియు దివ్యాంగుల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్మశాన వాటిక స్థలాన్ని పరిశీలించిన జువ్వాడి



**మెట్ పల్లి (మన వెలుగు) జూలై 19 :** మెట్పల్లి పట్టణ పూసల కులస్తుల విన్నపాన్ని పరిశీలించి ఈరోజు ఉదయం 11వ వార్డులో గల పూసల కులస్తుల స్మశాన వాటిక స్థలాన్ని మరియు రాకపోకలకు గల ఇబ్బందులను స్వయంగా కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నరసింహారావు పరిశీలించి మున్సిపల్ కమిషనర్ మరియు డి ఈ లను ఆదేశించి తగు చర్యలు తీసుకొని స్మశాన వాటికకు రోడ్డు నిర్మాణం చేయాలని ఆదేశించి నారు ఇట్టి కార్యక్రమంలో 11 వార్డు ఇంచార్జ్ కొమిరెడ్డి లింగారెడ్డి పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం 70 మంది పూసల సంఘం సభ్యులు మరియు అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు , నియోజకవర్గ ఇన్చార్జ్ తో పాటు మాజీ ఎంపీటీసీ సుంకేట ఆనంద్ మెట్పల్లి మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి కుస్తాపూర్ సర్పంచ్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు

# ఫిష్ వెంకట్ మృతి బాధాకరం

**మెట్ పల్లి (మన వెలుగు) జూలై 19 :** తెలుగు సినీ ప్రేక్షకులను తన ప్రత్యేకమైన హాస్య శైలి తో అలరించిన ప్రముఖ నటుడు ఫిష్ వెంకట్ మృతి వార్త తమను, ఈ ప్రాంత గంగపుత్రులను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రె స్ కమిటీ ఫిషరీస్ రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యులు కంతి హరికుమార్ అన్నారు. ఈ మేరకు శనివారం మెట్పల్లి లోని స్థానిక విలేకరులతో మాట్లాడిన ఆయన.. తమ గంగపుత్ర సామాజిక వర్గానికి చెందిన ఫిష్ వెంకట్ సినీ రంగంలోకి రాకముందు చేపల వృత్తిపై ఆధారపడి జీవించేవారని, దివంగత నటుడు శ్రీహరి ప్రోత్బలంతో సిని రంగంలో ప్రవేశించిన ఆయన.. అనంతరం సినిమాల్లో అంచలంచెలుగా ఎదిగి తనదైన కామెడీ, టైమింగ్, డైలాగ్ డెలివరీతో ప్రేక్షకుల మనసు దోచుకున్నారని అన్నారు. ఈ విషాద సమయంలో వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు శాంతిని, మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకున్నారు.

# మీసేవ సెంటర్లు ప్రభుత్వం నిర్దేశించిన సేవలను,ధరల పట్టిక ప్రకారం మాత్రమే సేవలు అందించాలి

## - ఆర్డీఓ రాజేంద్రకుమార్




**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూలై 19 :** నిజామాబాద్ నగరంలోని మీసేవ సెంటర్లు ప్రభుత్వం నిర్దేశించిన సేవలను, ధరల పట్టిక ప్రకారం మాత్రమే సేవలు అందించాలని ఆర్డీఓ రాజేంద్రకుమార్ స్పష్టం చేశారు.నగరంలోని న్యూ అంబేద్కర్ భవన్లో నిజామాబాద్ ఉత్తర, దక్షిణ మండల పరిధిలోనికి వచ్చే మీసేవ కేంద్ర నిర్వాహకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నిజామాబాద్ రెవెన్యూ డివిజన్ అధికారి రాజేందర్ హాజరయ్యారు. ఈ సమావేశం నిజామాబాద్ ఉత్తర తహసిల్దార్ బి. విజయ కాంత్ రావ్, దక్షిణ తాసిల్దార్ జె బాలరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ రాజేంద్రకుమార్ మాట్లాడుతూ జిల్లా అదనంగా రుసుము స్వీకరించినట్టు ఫిర్యాదు వస్తే వారి పైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. దరఖాస్తు స్వీకరించే సమయంలో అన్ని దస్తావేజులను, ధృవపత్రాలను పరిశీలించి అప్లోడ్ చేయాలని తెలిపారు. రేషన్ కార్డుల జారీకి మధ్యవర్తులు ఎవరైనా ఉంటె వారిపైన కేసు నమోదు చేయబడునని తెలిపారు. జాగ్రత్త వహించి ఇలాంటి తప్పిదాలు ఫిర్యాదు లేకుండా ఉండాలని తెలిపారు. ఈ సమావేశంలో నిజామాబాద్ ఉత్తర, దక్షిణ మండల మీసేవ ఆపరేటర్లు యాజమాన్యాలు పాల్గొన్నారు.

# జ్యోతిబాపూలే పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూలై 19 :** డిచ్పల్లి మండలం ధర్మారం(బీ ) గ్రామంలోని మహాత్మా జ్యోతిబాపూలే బీసీ బాలుర గురుకుల పాఠశాల/కళాశాలను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి శనివారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు.స్టోర్ రూమ్, కిచెన్, డైనింగ్ హాల్, డార్మెటరీ తదితర వాటిని పరిశీలించారు. స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన సన్నబియ్యం,ఇతర సరుకుల నాణ్యతను పరిశీలించి నిర్వాహకులకు కీలక సూచనలు చేశారు.డైట్ చార్జీలను పెంచుతూ ప్రభుత్వం అమలులోకి తెచ్చిన కొత్త మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అన్నది గమనించారు.ఆహార పదార్థాలను భద్రపరిచే విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, పరిశుభ్రమైన వాతావరణంలో భోజనం తయారు చేయాలని నిర్వాహకులకు సూచించారు. నిర్లక్ష్యానికి తావివ్వకుండా, మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని ఆదేశించారు. ఆయా సబ్జెక్టులలో వెనుకబడి ఉన్న విద్యార్థులను గుర్తించి, వారికి ప్రత్యేక బోధన అందిస్తూ,మరింత మెరుగైన ఫలితాలు వచ్చేలా అంకిత భావంతో కృషి చేయాలని పాఠశాల నిర్వాహకులను కలెక్టర్ ఆదేశించారు. అంతకుముందు ఆఫీస్ రూంలో పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ లతో సమావేశమై, ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.పర్యవేక్షణ అధికారి ఎల్లవేళలా అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. పాఠశాల నిర్వహణను పక్కాగా పర్యవేక్షించాలని, విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. మెనూ ప్రకారం ప్రతిరోజూ ఉడకబెట్టిన కోడిగుడ్లు అందిస్తున్నారా, టెండర్ ప్రక్రియ పూర్తయిందా అని ఆరా తీశారు. భోజనం తయారు చేసేందుకు వినియోగించే ఆహార పదార్థాలు, సరుకులు, కూరగాయలు కలుషితం కాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నాసిరకమైన బియ్యం, ఇతర ఆహార పదార్థాలు, కూరగాయలు సరఫరా చేసిన సమయంలో అధికారులకు సమాచారం అందించాలన్నారు. సిబ్బంది అటెండెన్స్, ఇతర రికార్డులను పరిశీలించిన కలెక్టర్, విద్యార్థుల రోజువారీ దినచర్య గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట ఆర్.సీ.ఓ సత్యనాథ్ రెడ్డి, డిచ్పల్లి తహసీల్దార్ సతీష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# మద్యం తాగి వాహనాలు నడిపి...ప్రాణాలు మీదికి తెచ్చుకోకండి

## - మద్యం తాగి వాహనం నడిపేవారు. అమాయకుల ప్రాణాలను ప్రమాదంలో పడేస్తున్నారు

## - పౌర సమాజానికి అండగా పోలీసులు



**పినపాక (మన వెలుగు) జూలై 19 :** అశ్వాపురం మండలంలోని మొండికుంట సెంటర్లో ఎస్సై మధు ప్రసాద్ తన సిబ్బందితో విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు ఈ నేపథ్యంలో వాహన డ్రైవర్స్ కు పలు సూచనలు చేశారు.మద్యం తాగి వాహనాలు నడిపితే జైలు శిక్ష తప్పదని ఎస్సై హెచ్చరించారు. వాహన ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. మద్యం తాగి వాహనం నడిపేవారు. అమాయకుల ప్రాణాలను ప్రమాదంలో పడేస్తున్నారని తెలిపారు. తాగి వాహనం నడపడం వల్ల దేశంలో సంవత్సరానికి లక్ష 50 వేల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని మద్యం మత్తులో ఎట్టి పరిస్థితుల్లో వాహనాలు నడపకూడ దన్నారు.పోలీసులు ఎప్పుడు పౌర సమాజానికి మంచి స్నేహితులని మంచి చేసిన వారికి అండగా ఉంటూ చెడు చేసిన వారికి కచ్చితంగా శిక్ష ఉంటుందన్నారు. 18 ఏళ్లు పైబడి డ్రైవింగ్ లైసెన్స్ ఉంటేనే వాహనాలు నడపాలని తెలిపారు. మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులు లేదా వాహన యజమానిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు. ఆర్టీసీ డ్రైవర్లకు కూడా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు నిర్వహించారు ఈ కార్యక్రమంలో అశ్వాపురం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వైన్ షాప్ పై పెట్రోల్ తో దాడి కేసులో ఒకరి అరెస్ట్



**పినపాక (మన వెలుగు) జూలై 19 :** అశ్వాపురం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం మొండికుంట వైన్స్ షాప్ లో శుక్రవారం రాత్రి క్యాషియర్ తోట వేణు పై పెట్రోల్ పోసిన వ్యక్తి పై కేసు నమోదు చేసి రిమాండ్ కి తరలించినట్లు అశ్వాపురం సిఐ జి అశోక్ రెడ్డి తెలిపారు. సిఐ తెలిపిన వివరాల ప్రకారం విపరీతంగా మద్యం సేవించి అప్పు ఇవ్వాలని అడగగా లేదన్నందుకు శుక్రవారం వైన్ షాప్ క్యాషియర్ తోట వేణు పై మొండికుంట గ్రామానికి చెందిన నగునూరు దుర్గాప్రసాద్ అనే వ్యక్తి బాటిల్ లో పెట్రోల్ తీసుకుని వచ్చి అక్కడ ఉన్న వారిపై పోసినట్లు తెలిపారు. ఇట్టి విషయంపై హత్యాయత్నం కింద కేసు నమోదు చేసి అరెస్టు చేసి శనివారం రిమాండ్ కు తరలించినట్లు అశ్వాపురం సిఐ జి అశోక్ రెడ్డి తెలిపారు.

# జీవో 49 ను రద్దు చెయ్యాలన్న సకల కళా డైరెక్టర్ కాత్లే శ్రీధర్

**బోథ్ (మన వెలుగు) జూలై 19 :** ఇచ్చోడ మండల కేంద్రంలోని దుబార్ పెట్ గ్రామానికి చెందినది ఆదివాసి సకల కళా డైరెక్టర్ కాత్లే శ్రీధర్ జియో నెంబర్ 49 ను రద్దు చేయాలని అన్నారు.ఈ సందర్భంగా ఆదివాసి సకల కళా సంక్షేమ సంఘం డైరెక్టర్ ప్రముఖ ఆదివాసి కళాకారుడు కాత్లే శ్రీధర్ మాట్లాడుతూ..... ఆదివాసీల ఉనికి అస్థిత్వం మనుగడను దెబ్బతీసే టైగర్ జోన్ ఆసిఫాబాద్ జిల్లాకు విస్తరిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొచ్చిన %+రూ% నెం.49ను రద్దు చేయాలని కోరుతూ.... ఈ నెల 21 సోమవారం రోజున ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలలో బందును పాటించాలని అమాయకులైన ఆదివాసులకు వారి అభివృద్ధికి కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహాయపడాలీ కానీ ఇలాంటి కొత్త కొత్త జీవులను తీసుకువచ్చి ఆదివాసుల మనుగడలను దెబ్బతీస్తే ఊరుకునేదే లేదని దానికోసమే ఉమ్మడి అదిలాబాద్ జిల్లా పకడ్బందీ గా బంద్ నిర్వహించాలని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఆదివాసి సకల కళా సంక్షేమ సంఘం డైరెక్టర్ ప్రముఖ ఆదివాసి కళాకారుడు కాత్లే శ్రీధర్ సీనియర్ కళాకారులు పెందుర్ భగవంతు రావు చాహకటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మన వెలుగు
TEL:T/TG/2024/0814
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
MANA VELUGU TELUGU DAILY



# సిపిఐ పార్టీ పోరాటాల వల్లనే అనేక చట్టాలు

**- కమ్యూనిస్ట్ పార్టీ అంటేనే ప్రశ్నించే గొంతుక**

**- మావోయిస్టులకు చంపగలరు కానీ సిద్ధాంతాలను ఎన్ కౌంటర్ చేయలేరు**

**- ప్రజా సంఘాల రూపకల్పన చేసింది సిపిఐ పార్టీ**






**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూలై 19 :** ఆపరేషన్ కగార్ అపకపోతే బీజేపీ మూల్యం చెల్లించుకోక తప్పదని సిపిఐ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు,మాజీ శాసన సభ్యులు చాడ వెంకట రెడ్డి అన్నారు.శనివారం నిజామాబాద్ నగరంలోని మున్నూరు కాపు కళ్యాణం మండపం మిని హాల్ లో సిపిఐ పార్టీ జిల్లా 22 వ మహా సభ వై. ఓమయ్య, రాజేశ్వర్, రాజన్న లా అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ శాసన సభ్యులు చాడ వెంకట రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పశ్య పద్మ పాల్గొన్నారు.అంతకు ముందు పార్టీ జండా ను పార్టీ సీనియర్ నాయకులు కంజర భూమయ్య ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కార్యదర్శి పి. సుధాకర్ జిల్లా రిపోర్ట్ ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ శాసన సభ్యులు,చాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.పార్టీ భవిష్యత్ కు బాటలు వేసేందుకు ఇలాంటి జిల్లా మహా సభలు దోహద పడతాయని అన్నారు. నిజామాబాద్ జిల్లాలో 22 మహా సభ విజయవంతంగా నిర్వహించడం గొప్ప విషయం అన్నారు.మార్క్సిజం సిద్ధాంతాల పునాదుల మీద ఏర్పడినదే సిపిఐ పార్టీ అన్నారు.ఆనాడు దేశంలో ఐదు వందల సంస్థానాలు ఏర్పడిన సమయంలో పార్టీ ద్వారా ఎన్నో పోరాటాలు చేసిన త్యాగ ధనుల పార్టీ మనదే అన్నారు. భారత దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని పోరాడిన ఏకైక పార్టీ అన్నారు. ఎన్నో పోరాటాలు చేసి వేలాది మందిని కోల్పోవడం జరిగిందని అన్నారు. సిపిఐ నుంచి విడిపోయిన సిపిఐ ఎం, సిపిఐ ఎంఎల్, అయిన అందరి సిద్ధాంతం ఒకటే అన్నారు. యంత్రాలు లేని సమాజం రావాలని, కావాలని, శ్రమకు తగ్గ ఫలితం రావాలని సిపిఐ పోరాటం చేస్తుందన్నారు. దోపిడి గురయ్యే వర్గానికి వెన్ను దన్నుగా నిలిచే వారం మనమే అన్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులు ప్రజలకు అందుతున్నాయా అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్య ముసుగులో బీజేపీ ప్రభుత్వం పేదలను, కార్మికులను మోసం చేస్తుందని అన్నారు. హక్కులను కాలరాస్తూన్న బీజేపీ పాలన ఎటువైపు వెళ్తుందని మండిపడ్డారు. కమ్యూనిస్ట్ పార్టీ అంటేనే ప్రశ్నించే గొంతుక అని అలాంటి వారిని జైల్ లో పెడుతూ,బీజేపీ హక్కులను కాలరాస్తున్నదని, ప్రజా సంఘాల రూపకల్పన చేసింది సిపిఐ పార్టీ అని అన్నారు. ప్రొఫెసర్ సాయి బాబా పై కేసులు పెట్టీ ఇబ్బందులకు గురి చేశారని, ఆయన నిర్దోషి అని కోర్టు తీర్పు ఇవ్వడం జరిగిందన్నారు. అలాంటి గొప్ప శక్తి గొంతు నొక్కే ప్రయత్నం చేయడం రాజ్యాంగ విరుద్ధం అన్నారు. మోడీ ప్రభుత్వం రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతున్నదన్నారు. 2026 లోపు నక్సలిజాన్ని అంతంమొందిస్తామని చెప్పడం అంటే ప్రశ్నించే వారిని అంతం చేస్తామని చెప్పడమేనని అన్నారు.బీజేపీ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తుందన్నారు. దొంగలకు, దుర్మార్గులకు కొమ్ముకాసే ప్రభుత్వాన్ని అంత చేయాలంటే మనమంతా ఒకటి అవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మనదేశంలో అన్ని ఉన్నాయి. రత్నాల గర్భం మన దేశమని బడా బాబులకు దోచి పెట్టే వారిపై దృష్టి సారించాలన్నారు.ప్రస్తుతం ప్రజల హక్కులను సాధించిన ఘనత సిపిఐ అనుబంధ సంఘాలు ఏఐటీయూసీ, రైతు సంఘాలు, మహిళ, విద్యార్థి సంఘాల వల్లనే అనేక చట్టాలు వచ్చాయని గుర్తు చేశారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పాలన బాగానే ఉన్నట్లు అనిపించినా పేదల గురించి ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. బనక చర్ల ద్వారా ఆంధ్రప్రదేశ్ కృష్ణ,గోదావరి జలాలు తీసుకెళ్లే ప్రయత్నం మానుకోవాలని అందుకు రాష్ట్ర కృషి చేయాల న్నారు.రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు,పశ్య పద్మ మాట్లాడుతూ.కేంద్రంలో ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ, అర్ ఎస్ ఎస్ విధానాలు కార్పొరేట్ శక్తులను వ్యతిరేకిస్తూ సిపిఐ పోరాడుతున్న పరిస్థితి ప్రజలందరికీ తెలిసిన విషయమే అన్నారు. దేశానికి స్వాతంత్రం తెచ్చుకొని రాజ్యాంగం , ఆర్టికల్స్ ను ఏర్పాటు చేసుకుంటే, బీజేపీ కేంద్రంలో ఎన్నో ఎత్తుగడలు పన్నుతున్నారని అన్నారు. బీజేపీ పాలనను స్తంభింపచేస్తామని హెచ్చరించారు.2023, 2024 సంవత్సరంలో పేదరికం తగ్గిందని, పోషకాహారాల స్థాయి పెరిగిందని, ప్రచారాలకు పూలుకున్నారని, అబద్ధపు ప్రచారాలు మానుకోవాలన్నారు. ఇతర రంగాలలో ఉపాధి దొరకక, కార్మికులు వ్యవసాయ రంగం వైపు మళ్లుతున్నారని, వ్యవసాయ రంగం కూడా సంక్షోభంలో ఉందని అన్నారు. వ్యవసాయ రంగం దేశంలో సంపదను సృష్టించడంలో ఉపయోగ పడుతుందని చెబుతున్న ప్రభుత్వం రైతులకు అన్యాయం చేస్తుందన్నారు. రైతులకు రావలసిన ఎలాంటి సబ్సిడీలు ఇవ్వడం లేదన్నారు. కార్మిక కర్షక రంగాలలో రోజుకు 8 గంటల పని గంటలకు బదులుగా,10 గంటల , 12 పని గంటలకు పెంచాలని చూడటం సరికాదన్నారు. వామపక్ష పార్టీలతో కలిసి ఎజెండా రూపొందించుకొని మతతత్వ పార్టీపై పోరాటాలు చేసేందుకు కార్యాచరణ రూపొందిస్తామన్నారు. సిపిఐ పార్టీ అంటేనే ప్రజలకు నమ్మకం ఉందని, 100 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం కాకుండా, ఎన్నో పోరాటాల ఫలితంగా ఎన్నో చట్టాలు తీసుకురావడం సిపిఐ పార్టీకి దక్కిందన్నారు.ఈ మహా సభలో ఏ. విఠల్ గౌడ్, సాయిలు, స్వరూప రాణి, రఘు రాం నాయక్, అంజలి, దేవేందర్, అనిల్, హనుమండ్లు, కవిత, భాగ్యలక్ష్మి, మంద వెంకటేశ్వర్లు, ముత్యాలు సిపిఐ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల సందర్శన



**బోథ్ (మన వెలుగు) జూలై 19 :** ఇచ్చోడ మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ను శనివారము రోజు గ్రామ అభివృద్ధి కమిటీ ఇచ్చోడ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పెరుమాండ్ల నారాయణ మరియు ప్రధాన కార్యదర్శి రేణిగుంట సురేష్ మాట్లాడుతూ ఈ డిగ్రీ కళాశాలలో అపారమైన అనుభవజ్ఞులైన లెక్చరర్లు ఉన్నారని కళాశాలకు ప్రశాంతమైన వాతావరణం ఉన్నదని స్కాలర్షిప్ సౌకర్యం మరియు ఎన్ఎస్ఎస్ యూనిట్ కూడా ఉన్నదని మరియు %ఐజుజు% ( డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ ) ద్వారా ఉపాధి కల్పిస్తున్నారని తెలియజేశారు ఇట్టి కళాశాలలో బిఎ, బీకాం ( కంప్యూటర్ అప్లికేషన్స్) బీఎస్సీ లైఫ్ సైన్సెస్ ( బి జెడ్ సి, బి జెడ్ సి ఎస్ ) బిఎస్సి ఫిజికల్ సైన్సెస్( ఎంపీసీ, ఎంపీసీఎస్ ) కోర్సులు ఉన్నందున బోథ్ నియోజకవర్గంలోని అన్ని మండలాల విద్యార్థినీ విద్యార్థులు సద్వినియోగము చేసుకోవడానికి మరొక్కసారి ఆగస్టు ఒకటవ తేదీ నుంచి ఫోర్త్ ఫేస్ ఉన్నందున సుదూర గ్రామాల విద్యార్థినీ విద్యార్థులకు మంచి సదవకాశం కలిగినందుకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్స్ అధిక సంఖ్యలో పొంది విద్యార్థులు వినియోగించుకోగలరని తెలిపారు ఇట్టి కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ సలహా సభ్యులు అబ్దుల్ గఫార్, పొనకంటి ఆశన్న, పిల్లి నరేష్, పెరుమాండ్ల స్వామి, మరియు తదితరులు పాల్గొన్నారు.

## జాబితాపూర్ లో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ

**జగిత్యాల రూరల్ (మన వెలుగు) జూలై 19 :** జగిత్యాల రూరల్ మండల పరిధిలోని జాబితాపూర్ గ్రామంలో శనివారం మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ఇందిరమ్మ మంజూరు పత్రాలను అందజేశారు. అనంతరం లబ్ధిదారులు మాట్లాడుతూ మా సొంత ఇంటి కల నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటామని సహకరించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు ఈదుల రాములు, మాజీ సర్పంచ్ నీలం లక్ష్మి నరసయ్య, మారిశెట్టి లక్ష్మణ్, అరిగెల విజయ్, చిత్తారి రెడ్డి, జోగం రవీందర్, మారిశెట్టి సతీష్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతీ శిశు మందిర్ లో ఘనంగా ఆషాడం బోనాలు,గోరింటాకు పండగ వేడుకలు

**బోథ్ (మన వెలుగు) జూలై 19 :** ఇచ్చోడ మండల కేంద్రము లోని స్థానిక శ్రీ సరస్వతీ శిశు మందిర్ ప్రాథమిక పాఠశాల లో ఆషాఢ మాసంలో నిర్వహించే బోనాల పండుగ ను శనివారం పాఠశాల లో నిర్వహించి తెలంగాణ సంస్కృతి,సాంప్రదాయాలను విద్యార్థులకు పాఠశాల ఆచార్యులు పరిచయం చేశారు.బోనాలు వండి అమ్మవారికి నైవేద్యం సమర్పించి,బోనాల పాటలకు నృత్యాలు చేస్తూ,పోతురాజు వేషధారణ లో విద్యార్థులు అలరించారు.అలాగే ఆశాడ మాసంలో గోరింటాకు పెట్టుకునే సంప్రదాయం గురించి విద్యార్థులకు ఆచార్యులు వివరించారు.వర్షాకాలం లో వచ్చే వ్యాధులకు కారణమయ్యే సూక్ష్మ క్రిములను నశింప జేయడానికి గోరింటాకును చేతులకు పెట్టుకోవడం వల్ల సూక్ష్మ క్రిములు చేతులకు అంటకుండా రోగాల బారిన పడకుండా ఉంటామని, దీనిలో సైన్స్ దాగుందని అన్నారు. నేటి ఆధునిక రసాయనాలు వాడి తయారు చేసిన గోరింటాకు వాడుతున్నారని,స్వచ్ఛమైన గోరింటాకు వాడాలని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఆచార్యులు ఉషారాణి,గాయత్రి,భారతి,సుజాత,శంకర్ మరియు పోషకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆదాయ వనరుల పెంపుపై స్థానిక సంస్థలు దృష్టి సారించాలి

**- రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య**

**- ఉమ్మడి జిల్లా స్థానిక సంస్థల అధికారులతో సమీక్ష**





**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూలై 19 :** స్థానికంగా అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను వినియోగించుకుంటూ,ఆదాయ వనరులను పెంపొందించుకునే దిశగా స్థానిక సంస్థలు చిత్తశుద్ధితో కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య సూచించారు.అనవసర వ్యయాన్ని తగ్గించుకుని, ఆదాయ వనరుల ద్వారా రాబడిని పెంచుకున్నప్పుడే స్థానిక సంస్థల ద్వారా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ, వారి జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో శనివారం ఉమ్మడి జిల్లా స్థానిక సంస్థల అధికారులతో రాష్ట్ర ఆర్థిక సంఘం సభ్యులు ఎం.రమేష్, సంకెపల్లి సుధీర్ రెడ్డిలతో కలిసి చైర్మన్ సిరిసిల్ల రాజయ్య సమీక్ష నిర్వహించారు. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల కలెక్టర్లు టి.వినయ్ కృష్ణారెడ్డి, ఆశిష్ సంగ్వాన్ లు ఉమ్మడి జిల్లాలో స్థానిక సంస్థల పనితీరు గురించి చైర్మన్ కు వివరించారు. మున్సిపల్ పట్టణాలు, గ్రామ పంచాయతీలలో పారిశుధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాలు, తడి, పొడి చెత్త సేకరణ, పచ్చదనం పెంపు, పన్ను వసూళ్లు, స్వయం ఉపాధి పథకాల అమలు, ప్రజల జీవన ప్రమాణాల పెంపు కోసం కొనసాగుతున్న కార్యక్రమాలు, గ్రాంట్స్ రూపంలో సమకూరుతున్న ఆదాయం, ఇతర మార్గాల ద్వారా స్థానిక సంస్థలకు అందుతున్న రాబడి తదితర అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. స్టేట్ ఫైనాన్స్ కమిషన్ ద్వారా విడుదల అయిన నిధులు, వాటి వెచ్చింపు వివరాలను గణాంకాల ద్వారా వెల్లడించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య మాట్లాడుతూ, గ్రామ స్వరాజ్యమే దేశ స్వరాజ్యమని గుర్తు చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకొని గ్రామీణ ప్రాంతాల ప్రజలను కూడా ప్రజాస్వామ్య పరిపాలనలో భాగస్వాములు చేస్తూ, వారి సామాజిక, ఆర్థిక స్థితిగతుల మెరుగుదలకు స్థానిక సంస్థలు చిత్తశుద్ధితో కృషి చేయాలని హితవు పలికారు. ఆదాయ వనరులు అభివృద్ధి చేసుకుని, పల్లె, పట్టణ ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల కోసం శాస్త్రీయ దృక్పథంతో పని చేయాలని అన్నారు.చైతన్యవంతమైన సమాజ నిర్మాణం జరిగి, అన్ని వర్గాల వారు అభివృద్ధి పథంలో ముందుకు సాగాలన్నదే ఆర్థిక సంఘం ధ్యేయమని చైర్మన్ స్పష్టం చేశారు. ఆర్థిక అసమాన తలు, సామాజిక వ్యత్యాసాలు సమసిపోయి, మానవ సంపద, వారి శక్తియుక్తులు సమాజానికి ఉపయో గపడేలా కృషి జరగాలన్నారు. ఈ దిశగా ప్రజలకు, ప్రభుత్వానికి కమిషన్ వారధిగా నిలుస్తూ సామాజిక అభ్యున్నతి కోసం చేపట్టాల్సిన చర్యలపై ప్రభుత్వానికి నివేదిక రూపంలో ఫైనాన్స్ కమిషన్ సూచనలు చేస్తుందని తెలిపారు. అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డులలో ప్రతి నివాస గృహానికి రక్షిత మంచినీరు సరఫరా జరిగేలా, పారిశుధ్య నిర్వహణ పక్కాగా కొనసాగేలా స్థానిక సంస్థలు నిశిత పర్యవేక్షణ చేయాలన్నారు. కొత్త గ్రామ పంచాయతీలుగా మారిన తండాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. వీధి దీపాలకు సోలార్ విద్యుత్ ను వినియోగిస్తే కరెంటు బిల్లుల భారాన్ని తగ్గించుకోవచ్చని అన్నారు. ప్రయోగాత్మకంగా చిన్న గ్రామ పంచాయతీలలో సోలార్ విద్యుత్ విధానాన్ని అమలు చేస్తూ, క్రమంగా అన్ని స్థానిక సంస్థలకు విస్తరిస్తూ నిజామాబాద్ ఉమ్మడి జిల్లాను ఆదర్శంగా నిలపాలని చైర్మన్ సూచించారు. అదేవిధంగా నిధుల కోసం పూర్తిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పైనే ఆధారపడకుండా ఆదాయం సమకూర్చే అన్ని వనరులను సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. పన్ను వసూళ్లు, ప్రకటనలపై వచ్చే రాబడి, వృత్తి పన్ను, వ్యాపార వాణిజ్య సముదాయాలు, ఇతర నిర్మాణాలకు సంబంధించి నిర్ణీత రుసుము వసూలు చేస్తూ స్థానిక సంస్థలు ఆర్థిక పరిపుష్టి సాధించేలా కృషి చేయాలని అన్నారు. స్థానిక సంస్థలలో ఆదాయం వనరులు పెంపొందించుకునేందుకు గల అవకాశాలపై అధికారుల నుండి సలహాలు స్వీకరించారు. వీటిని క్రోడీకరించి ప్రభుత్వానికి నివేదిస్తామని చైర్మన్ సిరిసిల్ల రాజయ్య వెల్లడించారు. సమీక్షా సమావేశంలో. రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, ఉమ్మడి జిల్లా అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, చందర్ రాథోడ్, నిజామాబాద్ ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డీపీఓ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ లు, జెడ్పీ సీఈఓలు, డీఎల్పీఓలు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. కాగా, ఉమ్మడి జిల్లా సమీక్షకు హాజరైన రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్యను ఆర్ అండ్ బీ అతిథి గృహం వద్ద నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల కలెక్టర్లు టి.వినయ్ కృష్ణారెడ్డి, ఆశిష్ సంగ్వాన్, నిజామాబాద్ సీ.పీ సాయి చైతన్య తదితరులు పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు.

# విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకోవద్దు, ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి

**- వామపక్ష విద్యార్థి సంఘాల ర్యాలీలో ప్రభుత్వానికి హెచ్చరిక**

**- ఏఐపిఎస్ యూ రాష్ట్రా అద్యక్షులు బోడ అనిల్**




**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూలై 19 :** తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న రూ. 8,000 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్,స్కాలర్షిప్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిజామాబాద్లో పెద్ద ఎత్తున విద్యార్థి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ రాజీవ్ గాంధీ ఆడిటోరియం నుండి ఎన్టీఆర్ చౌరస్తా వరకు సాగింది.ఈ సందర్భంగా ఏఐపిఎస్యు రాష్ట్ర అధ్యక్షుడు బోడ అనిల్ మాట్లాడుతూ.వేలాది మంది విద్యార్థుల సర్టిఫికెట్లు ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలల్లో విద్యార్థుల మేమూలు రాకపోవడంతో ప్రైవేట్ యాజమాన్యాలు ఫీజు కడితే గాని సర్టిఫికెట్లు ఇవ్వమంటున్నారు దిన్ని వల్ల వారు ఉన్నత విద్యకు దూరమవుతున్నారు.ఇది చాలా విషాదకరం" అని వ్యాఖ్యానించారు. ఇప్పటికీ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని కేటాయించకపోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తోందన్నారు.అసెంబ్లీలో విద్యారంగంపై చర్చ లేకుండా కాలయాపన చేయడం, ఎన్నికల ముందు హామీలు ఇచ్చిన ఫీజు రీయింబర్స్మెంట్ను మర్చిపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు."బడ్జెట్ లేదంటూ ప్రభుత్వ నేతలు చెప్పడం సరికాదు. మీ ఎమ్మెల్యేలు, మంత్రుల కాన్వాయ్లకు జీతాలకు డబ్బులు ఎక్కడినుంచి వస్తున్నాయి?" అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ఇతర సంక్షేమ పథకాల బడ్జెట్లోంచి కొంత భాగాన్ని విద్యార్థుల కోసం కేటాయిస్తే సమస్యలు పరిష్కారమవుతాయని చెప్పారు. బెస్ట్ అవైలబుల్ స్కీమ్కు రూ.150 కోట్లు బకాయిలు కూడా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.స్కీం ద్వారా చేరిన విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడొద్దని హెచ్చరించారు.కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యా విధానాన్ని అమలు చేయకుండా అసెంబ్లీలో చట్టం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఇంటర్మీడియట్ కాలేజీల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టాలి,సంక్షేమ హాస్టల్లో నాణ్యమైన మెనూ అమలుకు చర్యలు తీసుకోవాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ డిమాండ్లపై ప్రభుత్వం స్పందించకపోతే జూలై 23న జరగనున్న విద్యాసంస్థల బంద్ ద్వారా విద్యార్థుల శక్తిని చూపించడమే మాకున్న మార్గమవుతుంది" అని బోడ అనిల్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వామపక్ష విద్యార్థి సంఘాలు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాచకొండ.విగ్నేష్, పిడిఎస్ యు, జిల్లా కార్యదర్శి కర్క గణేష్, పీడీఎస్ యు జిల్లా కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్,ఏఐఎఫ్డిఎస్జాతీయ కన్వీనర్ బేకరీ రాజశేఖర్, ఏఐఎస్బి,జిల్లా అధ్యక్షులు నాగరాజు, వీడియోస్ యు ఉమ్మడి జిల్లా కార్యదర్శి సతీష్, ఏఐపిఎస్యు జిల్లా ఉపాధ్యక్షులు గోపాల్ సింగ్ ఠాగూర్ పిడిఎసు జిల్లా సహాయ కార్యదర్శి ప్రిన్స్, ఎస్ ఎఫ్ ఐ, జిల్లా సహాయ కార్యదర్శి దినేష్ ఇతర నాయకులు సాయి కృష్ణ, సృజన్, శివ, గణేష్, యశ్వంత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

TEL:T/TG/2024/0814
మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
MANA VELUGU TELUGU DAILY



# ఉప్పల్ సీఐ ఎలక్షన్ రెడ్డిపై సస్పెన్షన్ వేటు




**హైదరాబాద్ సిటీ బ్యూరో (మన వెలుగు) జులై 17 :** హైదరాబాద్ క్రికెట్ అసోషియేషన్?లో భారీగా నిధుల అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై హెచ్?సీఏ అధ్యక్షుడు జగన్మోహన్ రావుతో పాటు హెచ్?సీఏ సెక్రటరీ దేవరాజ్, ట్రెజరర్ జగన్నాథ్ శ్రీనివాస్ రావు, సీఈవో సునీల్ కుమార్, శ్రీ చక్ర క్రికెట్ క్లబ్ జనరల్ సెక్రెటరీ రాజేందర్ యాదవ్, రాజేందర్ యాదవ్ భార్య కవిత మొత్తం ఆరుగురిపై సీఐడీ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఏ2గా ఉన్న దేవరాజ్?ను తప్ప మిగిలిన అధికారులను సీఐడీ అధికారులు అరెస్ట్ చేశారు. దేవరాజ్ మాత్రం పోలీసులకు చిక్కకుండా పరారీలో ఉన్నారు. దేవరాజ్ పరార్ కావడానికి ఉప్పల్ సీఐ ఎలక్షన్ రెడ్డే కారణమని అధికారులు గుర్తించారు. దేవరాజ్ అరెస్ట్?కు సీఐడీ రంగం సిద్ధం చేయగా.. అరెస్ట్ సమాచారాన్ని ముందుగానే దేవరాజ్?కు చేరవేశాడు ఎలక్షన్ రెడ్డి. దీంతో దేవరాజ్ సీఐడీకి చిక్కలేదు. సీఐడీ సమాచారాన్ని ముందుగా లీక్ చేసినందుకు సీఐ ఎలక్షన్ రెడ్డిపై సస్పెన్షన్ వేటు వేశారు అధికారులు. తనకు సంబంధం లేని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్?సీఏ) వ్యవహారంలో తలదూర్చడంతో ఎలక్షన్ రెడ్డిపై అధికారులు వేటు వేశారు.

# ఏజే ఫోటోగ్రఫీ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో

## ముఖ్య అతిథిగా తుంగతుర్తి రవి

**హైదరాబాద్ సిటీ బ్యూరో (మన వెలుగు) జులై 17 :** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని విష్ణుపురి కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఏ జే ఫోటోగ్రఫీ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి షాప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా యాజమాన్య సభ్యులను అభినందించి తుంగతుర్తి రవి మాట్లాడుతూ, ఇది యువత కోసం ఒక మంచి అవకాశంగా నిలుస్తుందని, వారి క్రియేటివిటీకి మార్గం వేయాలని ఆకాంక్షిస్తున్నాను” అని తెలిపారు. కొత్తగా ప్రారంభమైన ఫోటోగ్రఫీ షాప్ యాజమాని అయిన అజయ్ కి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల




నాయకులు,వారి కుటుంబ సభ్యులు,స్నేహితులు,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# 50 కోట్లు కాదు ఇంకా ఎక్కువే ఇవ్వొచ్చు



దర్శకుడు లోకేష్ కనగరాజ్ తాను కూలికి 50 కోట్ల రెమ్యునరేషన్ తీసుకున్నట్టు ఓపెన్ గా ఒక ఇంటర్వ్యూలో చెప్పడం అందరిని ఆశ్చర్యానికి గురి చేసింది. మాములుగా స్టార్ డైరెక్టర్లు ఓపెన్ ప్లాట్ ఫార్మ్ మీద పారితోషికాల గురించి మాట్లాడరు. ఒకవేళ మీడియాలో ఏమైనా నెంబర్లు వచ్చినా మౌనంగా దాటేస్తారు తప్పించి ఔననో కాదనో చెప్పరు. కానీ లోకేష్ మాత్రం బాహాటంగా ఒప్పేసుకున్నాడు. అంతే కాదు లియో ఆరు వందల కోట్లు వసూలు చేసింది కాబట్టి ఇప్పుడు తాను తీసుకునే మొత్తాన్ని రెట్టింపు చేయడంలో తప్పేముందని అడిగాడు. మార్కెట్ డిమాండ్ ప్రకారమే తనకిస్తున్నారని వివరణ ఇచ్చాడు.లోకేష్ చెప్పిందాంట్లో పూర్తి లాజిక్ ఉంది. ఎందుకంటే కూలికి ఇంత క్రేజ్ రావడానికి కారణం కేవలం రజనీకాంత్ ఒక్కరే కాదు. ఒకవేళ ఇదే సినిమా ఇదే టైటిల్ తో దర్శకుడు ఏ వెంకట్ ప్రభునో లేదా లింగుస్వామినో అయ్యుంటే పరిస్థితి ఎలా ఉండేది. ఖచ్చితంగా ఇప్పుడున్న హైప్ లో సగం మాత్రమే ఉండేది. ఎందుకంటే రజని పేరు మీదే బిజినెస్ జరగడం లేదు. జైలర్ మినహాయించి పెద్దన్న, పేట, కాలా, కబాలి, 2.0 మన దగ్గర ఏమయ్యాయో అందరికీ తెలిసిందే. కానీ ఇప్పుడు లోకేష్ బ్రాండ్ తలైవర్ కు తోడవ్వడం వల్ల ఎక్కడ లేని అంచనాలు పెరిగిపోయి ప్రాజెక్టుకి అన్ని భాషల్లో క్రేజ్ వచ్చింది. ఈ లెక్కన లోకేష్ కనగరాజ్ అమీర్ ఖాన్ తో చేయబోయే మూవీకి వంద కోట్లకు పైగా తీసుకున్నా ఏ మాత్రం ఆశ్చర్యపోనక్కర్లేదు. కూలి బ్లాక్ బస్టర్ అయితే అంతకన్నా ఎక్కువ ఇచ్చినా షాకవ్వాల్సిన పని లేదు. రెండేళ్లు ఈ మూవీ కోసం కష్టపడిన లోకేష్ దీన్ని ప్యాన్ ఇండియాలో తీయాలనే తాపత్రయం చూపించకపోవడం మెచ్చుకోవాల్సిన విషయం.

# రాజా సాబ్ వెనక్కు తగ్గే ఛాన్సే లేదు



డిసెంబర్ 5 విడుదల కాబోతున్న ది రాజా సాబ్ డేట్ మారొచ్చనే ప్రచారం ఒక వర్గంలో మొదలు కావడంతో ప్రభాస్ ఫ్యాన్స్ అయోమయం చెందుతున్నారు. ఇప్పటికే పలు వాయిదాలకు లోనైన ఈ ప్యాన్ ఇండియా మూవీ చెప్పిన టైంకే రావాలని వాళ్ళ కోరిక. ఎవరు ఎలాంటి గాసిప్స్ మొదలుపెట్టినా రాజా సాబ్ రాకలో ఎలాంటి మార్పు ఉండదు. ఒకవేళ సంక్రాంతి ఆప్షన్ ఏమైనా చూస్తున్నారేమో అనే సందేహం రావొచ్చు. కానీ ఆ అవకాశం కూడా లేదు. ఎందుకంటే సోలో డేట్ వదిలేసి అనవసరంగా కాంపిటీషన్ లో దిగడం వల్ల ఓపెనింగ్స్ తో పాటు వసూళ్లు ఎఫెక్టవుతాయి. ప్రభాస్ వస్తాడని అందరూ తప్పుకోలేరుగా. ప్రాక్టికల్ గా చూస్తే డిసెంబర్ 5 బెస్ట్ డేట్. ఎందుకంటే అదే తేదీకి వచ్చిన పుష్ప 2 ది రూల్ రెండు వేల కోట్లకు దగ్గరగా వెళ్ళింది. పరిమిత మార్కెట్లతోనూ యానిమల్ డిసెంబర్ మొదటి వారంలో వచ్చి తొమ్మిది వందల కోట్లకు పైగా కొల్లగొట్టింది. ఇవి సోలోగా రావడం ఎంత పెద్ద మేలయ్యిందో డిస్ట్రిబ్యూటర్లను నిద్రలో లేపి అడిగినా చెబుతారు. ది రాజా సాబ్ కూడా ఇదే స్ట్రాటజీని ఫాలో కావాలని చూస్తోంది. ఎందుకంటే ఒకవేళ సంక్రాంతిని వెళదామనుకునా చిరంజీవి రావిపూడిల మెగా 157 బరిలోనే ఉంటుంది. డాకు మహారాజ్, గేమ్ ఛేంజర్ లను దాటుకుని సంక్రాంతికి వస్తున్నాంతో అనిల్ ఎంత పెద్ద హిట్టు కొట్టాడో చూశాం. రవితేజ కిషోర్ తిరుమల సినిమా, నవీన్ పోలిశెట్టి అనగనగా ఒక రాజు ఆల్రెడీ అఫీషియల్ గా బరిలో ఉన్నాయి. అసలైనది మరొకటి ఉంది. విజయ్ జన నాయగన్ పొంగల్ కే వస్తుంది. రాజా సాబ్ కనక పండగ సీజన్ కోరుకుంటే తమిళనాడు, కేరళలో విజయ్ వల్ల ప్రభాస్ ఓపెనింగ్స్, థియేటర్ పంపకాలు ప్రభావితం చెందుతాయి.

# సగం బరువు దించేసుకున్న కింగ్డమ్




జూలై 31 విడుదల కానున్న కింగ్డమ్ బడ్జెట్ పరంగా చాలా పెద్ద ఒత్తిడిని ఎదురుకుంది. విజయ్ దేవరకొండ మార్కెట్ ని మించి వంద కోట్ల దాకా ఖర్చు పెట్టడం థియేట్రికల్ గా రిస్క్ అయ్యింది. ఎందుకంటే బ్లాక్ బస్టర్ టాక్ వస్తే ఓకే. లేదంటే లెక్కలు ప్రమాదంలో పడతాయి. కానీ అలాంటి టెన్షన్ లేకుండా ఓటిటి డీల్ యాభై కోట్లకు క్లోజ్ అయ్యిందని లేటెస్ట్ అప్డేట్. హక్కులు కొన్న నెట్ ఫ్లిక్స్ నాలుగు వారాల విండో కింద ఇంత మొత్తానికి అంగీకారం తెలిపినట్టు వినికిడి. ఇది ఎప్పుడో జరిగిన ఒప్పందమే అయినా తాజాగా వచ్చిన లీక్స్ ప్రకారం చూసుకుంటే రౌడీ బాయ్ మార్కెట్ కు ఇది పెద్ద మొత్తమనే చెప్పాలి. కింగ్డమ్ కు ఇంత క్రేజ్ రావడం వెనుక కారణాలున్నాయి. ఇది రెగ్యులర్ కమర్షియల్ మూవీ కాదు. పీరియాడిక్ సెటప్ లో శ్రీలంక శరణార్థుల బ్యాక్ డ్రాప్ ని తీసుకుని దర్శకుడు గౌతమ్ తిన్ననూరి చాలా ఇంటెన్స్ గా తెరకెక్కించాడు. పైకి యాక్షన్ డ్రామాలా కనిపిస్తున్నా బలమైన బ్రదర్ సెంటిమెంట్ టచ్ చేసేలా ఉంటుందని యూనిట్ వర్గాల మాట. దీనికి తోడు అనిరుద్ రవిచందర్ సంగీతం రక్షణ కవచంలా నిలబడి యూత్ లో క్రేజ్ పెంచుతోంది. ఏ స్థాయి మ్యూజిక్ ఇచ్చాడనేది థియేటర్లలో తెలుస్తుంది కానీ సినిమా మీద బజ్ పెరిగేందుకు తన పేరు బయట రాష్ట్రాల్లో ట్రంప్ కార్డు అయ్యిందనేది వాస్తవం. ఇక మిగిలిన యాభై కోట్లను కింగ్డమ్ థియేటర్ల నుంచి వసూలు చేయాల్సి ఉంటుంది. కాకపోతే రెండు వారాల్లో ఆ టార్గెట్ పూర్తి చేయాలి. ఎందుకంటే కింగ్డమ్ వచ్చిన సరిగ్గా పధ్నాలుగు రోజులకు కూలి, వార్ 2 లు బాక్సాఫీస్ మీద అటాక్ చేస్తాయి. అప్పటికంతా విజయ్ దేవరకొండ తన లక్ష్యాన్ని చేరుకుంటే రిలాక్స్ అవ్వొచ్చు.

# ఇండియన్ 3 మోక్షానికి రజనీకాంత్ చొరవ...?




లెజెండరీ హీరో అండ్ డైరెక్టర్ కమల్ హాసన్, శంకర్ లు ఎంత బ్యాడ్ ఫేజ్ లో ఉన్నారో చెప్పనక్కర్లేదు. ఇండియన్ 2, థగ్ లైఫ్ డిజాస్టర్లతో లోకనాయకుడు డీలా పడగా భారతీయుడు 2, గేమ్ ఛేంజర్ తో ఇండియన్ స్పిల్బర్గ్ తన భవిష్యత్తునే ప్రశ్నార్థకం చేసుకున్నారు. వీళ్ళిద్దరి కలయికలో పెండింగ్ ఉండిపోయిన సినిమా ఒకటుంది. అదే ఇండియన్ 3. ఎప్పుడు ఎక్కడ రిలీజవుతుందో ఎవరికీ తెలియదు. కొందరు థియేటర్ అన్నారు, మరికొందరు ఓటిటి అన్నారు ఇంకొకరు అసలు వెలుగులోకి రాదన్నారు. ఇంత సందిగ్ధం మధ్యలో ఈ ప్యాన్ ఇండియా మూవీ మోక్షానికి రజనీకాంత్ చొరవ తీసుకున్నట్టు చెన్నై టాక్. తనకు బాగా కావాల్సిన లైకా ప్రొడక్షన్స్, శంకర్ తరఫున కమల్ హాసన్ తో మాట్లాడి వీలైనంత వేగంగా దీన్ని బయటికి తీసుకొచ్చేలా ఏర్పాట్లు చేసుకోమని ముగ్గురితో మాట్లాడి ఒప్పించారట. బ్యాలన్స్ ఉన్న షూటింగ్, రీ రికార్డింగ్, డబ్బింగ్ తదితర కార్యక్రమాలకు ఎలాంటి రెమ్యునరేషన్ డిమాండ్ చేయకూడదనే నిబంధనకు కమల్, శంకర్ ఇద్దరూ అంగీకరించినట్టు వినికిడి. రిలీజయ్యాక ఒకవేళ సినిమా బ్లాక్ బస్టర్ అయితే ముందు వచ్చిన నష్టాలన్నీ పోను ఎంతైతే మిగులుతుందో దాని నుంచి పారితోషికాలు తీసుకోవచ్చట. అధికారికంగా ఇదంతా బయటకు చెప్పలేదు కానీ కోలీవుడ్ వర్గాల్లో టాక్ ఉంది. నిజానికి అసలైన కథ ఇండియన్ 3లోనే ఉంది. కేవలం సీక్వెల్ క్రేజ్ మీద ఎక్కువ డబ్బు చేసుకునే ఉద్దేశంతో ఇండియన్ 2ని చుట్టేయడం దారుణమైన ఫలితాన్ని ఇచ్చింది. ఫలితంగా మూడో భాగం మీద కొంచెం కూడా క్రేజ్ లేకుండా పోయింది. ఇప్పుడు మార్గం సుగమం కావడం అభిమానులకు శుభ వార్తే. సేనాపతి ఉగ్రవాదిగా మారడానికి కారణాలు, బ్రిటిషర్లతో అతను చేసిన యుద్ధాలు తదితర చాలా అంశాలు ఇండియన్ 3లో ఉండబోతున్నాయి. అనిరుద్ రవిచందర్ అందించిన మెయిన్ సాంగ్స్ ఇందులో చూడచ్చు. కమల్ కు జోడిగా కాజల్ అగర్వాల్ దర్శనం కూడా పార్ట్ 3లోనే జరగనుంది. చూద్దాం ఇదెంతవరకు నిజమో.

# బ్లాక్‌బస్టర్ సీక్వెల్.. పక్కానే కానీ



బాలీవుడ్లో బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్లలో ‘భజరంగి భాయిజాన్’ ఒకటి. ‘బాహుబలి’ రిలీజైన కొన్ని వారాలకే విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర భారీ విజయాన్నందుకుంది. బాలీవుడ్లో రూ.500 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టిన తొలి చిత్రంగా నిలిచింది. సల్మాన్ ఖాన్ కెరీర్లో కంటెంట్ పరంగా కూడా బెస్ట్ మూవీస్‌లో ఒకటిగా దీన్ని చెప్పొచ్చు. ఈ సినిమాకు సీక్వెల్ తీయడం గురించి ఎప్పట్నుంచో చర్చ జరుగుతోంది. ఈ మూవీకి కథ అందించిన విజయేంద్ర ప్రసాదే.. సీక్వెల్ కోసం ఒక లైన్ రెడీ చేశారు. దాన్ని గతంలో సల్మాన్ ఖాన్‌కు చెబితే.. ఆయన ఆసక్తి ప్రదర్శించారని కూడా అన్నారు. కానీ తర్వాత ఏమైందో తెలియదు.ఐతే ఇప్పుడు దర్శకుడు కబీర్ ఖాన్ ‘భజరంగి భాయిజాన్’ సీక్వెల్ గురించి మాట్లాడాడు. ఆ సినిమా కచ్చితంగా తీస్తామని ప్రకటించారు. కానీ అందుకోసం తొందరపడమని స్పష్టం చేశాడు. “అన్ని సినిమాల సీక్వెల్స్, ఫ్రాంఛైజీలు మంచి స్పందన తెచ్చుకుంటున్నాయి. అలాంటి సమయంలో భజరంగి భాయిజాన్ సీక్వెల్ చేయడం మంచి ఆలోచనే అవుతుంది. గత రెండు దశాబ్దాల్లో అత్యంత ఆదరణ పొందిన చిత్రాల్లో ఒకటైన చిత్రం ఇది. కానీ ఆ సినిమా క్రేజ్‌ను క్యాష్ చేసుకోవడానికి, స్వప్రయోజనాల కోసం సీక్వెల్ తీయాలనుకుంటే కరెక్ట్ కాదు. మేం సీక్వెల్ చేస్తే.. అది ఫస్ట్ పార్ట్ కంటే గొప్పగా ఉండాలి. అలాంటి కథ ఎప్పుడు రెడీ అయితే అప్పుడు సినిమాను మొదలుపెడతాం. అది ఈ ఏడాది కావచ్చు. వచ్చే ఏడాది కావచ్చు. ఇంకా టైం పట్టొచ్చు. కానీ కథ గొప్పగా తయారైనపుడే సినిమా మొదలవుతుంది” అని కబీర్ ఖాన్ చెప్పారు. మరి అంత గొప్ప కథను మళ్లీ విజయేంద్ర ప్రసాదే ఇస్తారా.. లేక కబీర్ వేరే రచయితల సాయంతో స్క్రిప్ట్ రెడీ చేస్తారా అన్నది చూడాలి.

# రత్నం హిట్టు కొట్టడం అత్యవసరం



హరిహర వీరమల్లు హిట్టవ్వాలనేది కంటెంట్ మీద ఆధారపడినప్పటికీ దీని గెలుపు పవన్ కళ్యాణ్ కంటే ఎక్కువ నిర్మాత ఏఎం రత్నంకు చాలా అవసరం. ఫ్యాన్స్ కోరుకుంటున్నది కూడా అదే. అయిదేళ్ల నిర్మాణం. లెక్కలేనన్ని వాయిదాలు. వందల కోట్ల ఖర్చు. ఎదురు చూడటంలోనే సంవత్సరాలు గడిచిపోయాయి. అడిగితే పవన్ ఒక కమర్షియల్ మూవీ అయినా సరేననే వారు. కానీ రత్నం లక్ష్యం అది కాదు. ఎప్పటికి మర్చిపోలేని ఒక విజువల్ గ్రాండియర్ ఇవ్వాలి. ఇప్పటిదాకా పవన్ కళ్యాణ్ చేయని జానర్ ని టచ్ చేయాలి. బాహుబలి లాంటి ల్యాండ్ మార్క్ మూవీ తన బ్యానర్ లో ఎప్పటికీ ఉండిపోవాలి. కరోనా బ్రేకులు, మధ్యలో సెట్లకు జరిగిన ప్రమాదాలు, దర్శకత్వం నుంచి క్రిష్ తప్పుకోవడం లాంటి ఎన్నో అవాంతరాలు వీరమల్లుని చాలా ఇబ్బంది పెట్టాయి. ఇంకో ప్రొడ్యూసర్ అయితే మధ్యలోనే చేతులు ఎత్తేసేవారేమో కానీ రత్నం మాత్రం తప్పుకోలేదు. అన్ని సిద్ధమనుకుని రిలీజ్ డేట్ ప్రకటించాక కూడా వాయిదా వేయాల్సి రావడం, విఎఫెక్స్ కంపెనీల చుట్టూ తిరగడం ఇలా మాములు నరకం చూడలేదు. ఆఖరికి నెల రోజుల క్రితం జూలై 24 డేట్ అనౌన్స్ చేశాక సైతం ఫ్యాన్స్ అనుమానంగా చూశారంటే ఈ ప్రాజెక్టు ఎన్ని ఆటుపోట్లు, అవమానాలకు గురయ్యిందో అర్థం చేసుకోవచ్చు. వాటికి సమాధానం చెప్పాలి. ఇంత జరిగినా రత్నం కాన్ఫిడెంట్ గా ఉన్నారు. తెలుగు రాష్ట్రాల హక్కులను గంపగుత్తగా అమ్మకుండా అడ్వాన్స్ పద్ధతి మీద స్వంతంగా రిలీజ్ చేసేందుకు నిర్ణయించుకున్నారట. కొన్ని ఏరియాలు మినహాయించి దాదాపు ఇదే చేస్తారని సమాచారం. ఇన్ని వాయిదాలు, రిస్కులు భరించి హరిహర వీరమల్లు ఎట్టకేలకు థియేటర్లలో అడుగు పెట్టనుంది.

# వినడమే జీవన సాఫల్యం



ప్రపంచ శ్రవణ దినోత్సవం అనే విశిష్ట దినోత్సవం ప్రతి సంవత్సరం జూలై 18వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటారు. మన చుట్టూ ఉన్న శబ్దాల ప్రపంచాన్ని, శ్రవణ అనుభూతిని, మరియు శబ్దాల ద్వారా మన సంస్కృతుల, పరిసరాల పట్ల మన బంధాన్ని గుర్తు చేసుకోవడానికి ఈ దినోత్సవం ఒక విలక్షణమైన వేదిక. శబ్దానికి సంబంధించిన చైతన్యాన్ని పెంపొందించడం, శ్రవణ సామర్థ్యానికి ప్రాధాన్యత నివ్వడం, శబ్ద కాలుష్యాన్ని అరికట్టే శబ్దాలను స్వాగతించడం, వాటిని శ్రద్ధగా విన గలాగడం, వాటి వెనుకనున్న ప్రకృతి, భావం, జీవితాన్ని అర్థం చేసుకోవాలి అనే సంకల్పంతో జరుపుకునే ఈ దినోత్సవం వినికిడి అనే ప్రక్రియను వ్యక్తిత్వ వికాసానికి, పర్యావరణ పరిరక్షణకు, మానవ సంబంధాల మెరుగుదలకూ మార్గంగా చూపుతుంది. ఈ దినోత్సవాన్ని కెనడాకు చెందిన ప్రసిద్ధ స్వరకర్త, శబ్ద పర్యావరణ శాస్త్రవేత్త, రచయిత అయిన ఆర్. ముర్రే షేఫర్ జన్మదినాన్ని పురస్కరించుకొని జరుపుతారు. శబ్ద భౌగోళిక శాస్త్రానికి పితామహుడిగా గుర్తింపు పొందిన షేఫర్ స్థాపించిన వరల్డ్ సౌండ్‌స్కేప్ ప్రాజెక్ట్ ద్వారా శబ్దాన్ని శాస్త్రీయంగా అధ్యయనం చేయాలనే ఆలోచనకు బలమైన పునాదులు ఏర్పడ్డాయి. ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశం వినే సామర్థ్యానికి ప్రాధాన్యత నివ్వడం, శ్రవణ నైపుణ్యాలను ప్రజల్లో అభివృద్ధి చేయడం, శబ్ద పర్యావరణంపై అవగాహన పెంపొందించడం. వినడం అనేది కేవలం చెవుల ద్వారా శబ్దాలను గ్రహించడమే కాదు, అది మనసుతో కూడిన అవగాహన ప్రక్రియ. శ్రద్ధగా వినడం ద్వారా ఇతరుల భావోద్వేగాలను అర్థం చేసుకోవచ్చు, గౌరవించవచ్చు. సంభాషణల్లో స్పష్టత, సంబంధాల్లో గాఢత, సమస్యల పరిష్కారంలో లోతైన అర్థం వినికిడి ద్వారానే సాధ్యమవుతుంది. వినడం ఒక జీవిత నైపుణ్యం, అది అభ్యాసంతో బలపడే సామర్థ్యం. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా దాదాపు పదిహేను కోట్ల మందికి పైగా వ్యక్తులు శ్రవణ సమస్యలతో బాధపడుతున్నారు. ఈ సమస్యలు శబ్ద కాలుష్యం వల్ల మరింత తీవ్రంగా మారుతున్నాయి. పరిశ్రమల శబ్దం, వాహనాల మోత, నగరాల్లో పెరిగిన శబ్ద స్థాయిలు, నిరంతరంగా వినిపించే హార్న్‌లు వంటివి మానవ శ్రవణ సామర్థ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. శబ్ద కాలుష్యం వల్ల నిద్రలేమి, మానసిక ఆందోళన, రక్తపోటు, హృదయ సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశాలు పెరుగుతున్నాయని అధ్యయనాలు స్పష్టంగా సూచిస్తున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించిన విధంగా రాత్రిపూట శబ్ద స్థాయి 40 డెసిబెల్స్ లోపు ఉండాలి. కానీ భారతదేశం లోని మెట్రో నగరాల్లో ఇది 65 నుండి 85 డెసిబెల్స్ వరకు నమోదవుతోంది. ఈ విషయం శ్రవణ పరిరక్షణకు ఎంత అప్రమత్తత అవసరమో తెలియజేస్తుంది. ఈ నేపథ్యంలో ప్రపంచ శ్రవణ దినోత్సవం యొక్క ప్రాముఖ్యత మరింత పెరిగింది. ఈ దినోత్సవం సందర్భంగా అనేక దేశాలలో శ్రవణ కళలను ప్రోత్సహించే కార్యక్రమాలు నిర్వహించ బడుతున్నాయి. సౌండ్‌వాక్‌లు ద్వారా ప్రజలను తమ పరిసరాల శబ్దాల పట్ల శ్రద్ధగల వారుగా తయారు చేస్తారు. శ్రవణ కళా ప్రదర్శనలు, శాస్త్రీయ సెమినార్లు, వర్క్ షాపులు, సంగీత కచేరీలు వంటి కార్యాచరణలు వినే సంస్కృతిని అభివృద్ధి చేయడంలో తోడ్పడతాయి. ప్రతి సంవత్సరం ఈ దినోత్సవానికి ఒక ప్రత్యేకమైన థీమ్‌ను నిర్ణయిస్తారు. 2023లో "భవిష్య శ్రవణం" అనే అంశంతో, 2024లో "దూరపు వినికిడి" అనే అంశంతో నిర్వహించారు. ఈ థీముల ప్రకారం కళాకారులు, శాస్త్రవేత్తలు, విద్యార్థులు కొత్త ఆవిష్కరణలతో ముందుకొస్తారు. శ్రవణాన్ని ఒక కళగా, విజ్ఞానంగా, జీవన విలువగా చూడటానికి ఇది ఒక గొప్ప వేదికగా నిలుస్తోంది. భారతదేశంలో కూడా శబ్ద కాలుష్య నియంత్రణకు చర్యలు చేపడుతున్నా, అవి పరిమిత స్థాయిలోనే ఉన్నాయి. కొన్ని నగరాల్లో నాయిస్ మ్యాపింగ్ ద్వారా శబ్ద స్థాయిని కొలుస్తున్నారు. మౌన ప్రదర్శనలు, శబ్ద వినికిడి ప్రయోగాలు, కళా కార్యక్రమాలు పలు విద్యా, పర్యావరణ సంస్థలు నిర్వహిస్తున్నాయి. అయినా, వినే సామర్థ్యాన్ని విలువైన శక్తిగా గుర్తించి శ్రద్ధా శ్రవణాన్ని జీవితంలో భాగం చేసుకోవాలనే చైతన్యం ఇంకా విస్తృత స్థాయిలో ఏర్పడాల్సి ఉంది. శ్రవణం ప్రకృతితో మన బంధాన్ని మరింత బలపరుస్తుంది. కోయిల కూత, వర్షపు చినుకుల రమణీయత, అడవి జంతువుల అరుపులు, సముద్ర తరంగాల గర్జనలు - ఇవన్నీ మన శ్రవణ అనుభవాన్ని భౌతికానికి అందని పరవశ స్థాయికి తీసుకెళ్తాయి. ప్రకృతి ధ్వనులను మనసు పోగా వినగల సామర్థ్యం మనల్ని మానవతా వాదులుగా మలచ గలదు. శ్రవణం ఒక ధ్యాన ప్రక్రియ. అది మౌనాన్ని అర్థం చేసుకునే మార్గం. ఈ శ్రవణం ద్వారా మనం ప్రపంచాన్ని మరింత లోతుగా, ప్రశాంతంగా, స్పృహతో చూడ గలుగుతాం. ప్రపంచ శ్రవణ దినోత్సవం వినే సామర్థ్యానికి అంకితమైన ఒక సాంస్కృతిక ఉద్యమంగా నిలుస్తోంది. ఇది కేవలం ఒక రోజు జరుపుకునే కార్యక్రమం మాత్రమే కాదు, శ్రవణాన్ని ఒక జీవన విలువగా అభివృద్ధి చేసుకునే అవకాశం. ఈ దినాన్ని పురస్కరించుకొని మనమందరం ఒక్కసారి చుట్టూ ఉన్న ప్రకృతిని గమనించుదాం, మౌనాన్ని అలవర్చుకుందాం, శ్రద్ధగా వినే మనస్తత్వాన్ని మన జీవితాలలో నాటుదాం. వినడం ద్వారా అర్థం, అనుభూతి, అవగాహన పెరుగుతుంది. శ్రవణం ద్వారా మనిషి మౌనాన్ని అర్థం చేసుకుంటాడు. ఆ మౌనం లోనే ఉన్నది ప్రకృతి, శాంతి, జ్ఞానం. అందుకే వినే సామర్థ్యం మనకు అనుగ్రహం మాత్రమే కాదు, బాధ్యత కూడా. శ్రవణం మనిషి సంస్కృతికి మూలపునాది. దానిని గౌరవించాల్సిన సమయం ఇది.

# డిఫరెంట్ కాన్సెప్ట్‌తో..



వైరల్ షార్ట్ ఫిల్మ్‌గా పేరొందిన 'ఆ గ్యాంగ్ రేపు', దానికి స్వీకెల్‌గా రూపొందిన 'ఆ గ్యాంగ్ రేపు-2' షార్ట్ ఫిల్మ్‌ను తెరకెక్కించిన టీమ్ నుండి రాబోతున్న మరో క్రైమ్ థ్రిల్లర్ 'ఆ గ్యాంగ్ రేపు-3'. త్వరలోనే ప్రముఖ ఓటీటీలో స్ట్రీమింగ్ కానుంది. ఈ నేపథ్యంలో ట్రైలర్‌ను చిత్ర యూనిట్ విడుదల చేసింది. ఈ సందర్భంగా దర్శకుడు యోగేష్ కుమార్ మాట్లాడుతూ,'2015లో అనుకోకుండా నేను చేసిన చిన్న ప్రయత్నం వైరలై, మంచి గుర్తింపు తెచ్చింది. 'గ్యాంగ్ రేపు 2ః కూడా హిట్ అయ్యింది. నా స్నేహితుడు ఈ సినిమాను ప్రొడ్యూస్ చేశారు. డిఫరెంట్ కాన్సెప్ట్‌తో చేసిన ఈ సినిమా బ్లాక్‌బస్టర్ అవుతుంది. అందర్నీ అలరించే సన్నివేశాలు ఈ చిత్రంలో చాలా ఉంటాయి' అని అన్నారు. నిర్మాత మాట్లాడుతూ 'ట్రైలర్‌లోనే దర్శకుడి విజన్ అర్థమైపోతుంది. మంచి టీమ్‌తో చేసిన సినిమా ఇది. అందరూ హార్డ్ వర్క్‌తో చేసిన ఈ సినిమా తప్పకుండా విజయవంతం అవుతుంది' అని నిర్మాత నోక్షియస్ నాగ్స్ అన్నారు. నరేన్ అన్నసాగరం, ప్రీతి సుందర్, సందీప్ సాండిలియా, దయానంద్ రెడ్డి, మహిపాల్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి బ్యానర్: సహచర ప్రొడక్షన్స్, నిర్మాత: నోక్షియస్ నాగ్స్, దర్శకుడు: యోగేష్ కుమార్, డీఓపీ: నాని ఐనవల్లి, సంగీతం: కబీర్ రఫీ, ఎడిటర్: అనిల్ కుమార్ జల్లు.

# సామాజిక మార్పుకు సాధనం సాహిత్యం

ంటాల గోపాలకృష్ణ, (5 సెప్టెంబర్ 1920 -18 జూలై 1995) తెలుగు సాహిత్య భూమికపై తనదైన ముద్ర వేసిన బహుముఖ ప్రజ్ఞాశాలి. రచయిత, పాత్రికేయుడు, సంపాదకుడు, విమర్శకుడు, అనువాదకుడు, నాటకకర్తగా ఆయన సాహిత్య సేవ విస్తృత పరిధిని కలిగి ఉంది. భావ ప్రకటనను సామాజిక బాధ్యతగా స్వీకరించి, సాహిత్యాన్ని సామాజిక మార్పుకు సాధనంగా మలచిన రచయితగా ఆయన పేరు చిరస్థాయిగా నిలిచిపోయింది. గుంటూరు జిల్లా రెంటాల గ్రామంలో 1920లో జన్మించిన గోపాలకృష్ణ, బాల్యంలోనే పఠనంపై ఆసక్తి కలిగి చరిత్ర, ఆర్థికశాస్త్రాలలో విద్యాభ్యాసం చేశారు. విద్యాభ్యాసం తరువాత పాత్రికేయ వృత్తిలోకి అడుగుపెట్టి, 'ఆంధ్రప్రభ' పత్రికలో ఉపసంపాదకుడిగా తన జర్నలిజం జీవితాన్ని ప్రారంభించారు. ఆపై 'ఈనాడు' పత్రికలో కీలక పదవులు నిర్వహించారు. వార్తలను సామాజిక రాజకీయ విశ్లేషణతో సమన్వయం చేస్తూ, నూతన దృక్పథాన్ని పాఠకుల ముందు ఉంచారు. ఆయన రాసిన సంపాదకీయాలు పాఠకుల ఆలోచనా సరళిని ప్రభావితం చేశాయి. పత్రికా రచనను ప్రాణంలా భావించిన గోపాలకృష్ణ, మాతృభూమి, అభ్యుదయ, విజయప్రభ, ఆనందవాణి, ఆంధ్రజ్యోతి వారపత్రిక, స్వాతి మాసపత్రిక, బాలజ్యోతి పిల్లల పత్రిక వంటి అనేక ప్రముఖ ముద్రిత మాధ్యమాల్లో రచనలు కొనసాగించారు. వార్తల వెనుకనున్న సంక్లిష్టతను విశ్లేషించి ప్రజలకు చేరువ చేసే శైలితో ఆయన పాత్రికేయత విలక్షణంగా నిలిచింది. ఆయన కలం మానవీయ విలువలకు ప్రతిబింబంగా మారింది. సాహిత్య రంగంలో కూడా గోపాలకృష్ణ అభినవ దిశల్లో ప్రయాణించారు. ఇది నా కథ కాదు, కాలం కాకిలా ఎగిరింది, మనిషి స్వప్నం వంటి నవలల్లో వ్యక్తిగత స్వేచ్ఛ, సామాజిక నిరంకుశత, కుల వ్యవస్థలపై పోరాటం వంటి అంశాలను శక్తివంతంగా చిత్రించారు. ఆయన కథలు చిన్నవైనా భావ వ్యాప్తి లోతుగా, మానవ స్వభావం లోని అంతర్లీన సంఘర్షణలను ప్రతిఫలించే విధంగా ఉండేవి. ఆయన రచనల్లో సామాజిక స్పృహ స్పష్టంగా ప్రతిఫలించేది. అనువాద రంగంలో గోపాలకృష్ణ చేసిన కృషి విశేషంగా నిలిచింది. ముఖ్యంగా మార్క్సిస్ట్ సిద్ధాంతాలకు సంబంధించిన పలు ఆంగ్ల గ్రంథాలను తెలుగులోకి అనువదించి, అభ్యుదయ భావజాలాన్ని తెలుగు పాఠకులకు పరిచయం చేశారు. అనువాదాన్ని ఆయన భాషాంతరం కాదని భావాంతరంగా చూసారు. భావ గంభీరతను, భాషా సామర్థ్యాన్ని సమన్వయించుతూ చేసిన ఆయన అనువాదాలు తెలుగులో విశిష్టమైన స్థానం సంపాదించాయి. విమర్శా రచనలలో గోపాలకృష్ణ నిర్మాణాత్మక దృష్టితో, నిశితంగా, వాస్తవతను విశ్లేషించగల శైలితో నిలిచారు. వ్యక్తిగత అభిప్రాయాల కన్నా సామాజిక అవసరాలను ప్రతిబింబించగల రచనలవైపు దృష్టిపెట్టి, సమకాలీన సాహిత్యంపై గంభీరంగా స్పందించారు. ఆయన విమర్శలు సాహిత్యాన్ని తన సామాజిక బాధ్యత గుర్తు చేసుకునేలా చేసేవి. సంపాదకునిగా గోపాలకృష్ణ పాత్ర అసాధారణంగా నిలిచింది. అభ్యుదయ రచయితలకు ప్రోత్సాహం ఇచ్చి, వారి రచనలకు పత్రికల్లో చోటు కల్పించారు. నూతన రచయితలను తీర్చిదిద్దడంలో ఆయన నైపుణ్యం ప్రత్యేకమైనది. సంపాదకత్వాన్ని కేవలం పేజీల ఆవరణగా కాక, ప్రజా చైతన్య వేదికగా మలచిన వ్యక్తిగా ఆయన సాహిత్య చరిత్రలో గుర్తింపు పొందారు. సమకాలీన సమస్యలపై మౌలిక విమర్శను మేల్కొల్పే వ్యాసాల ద్వారా పాఠకులలో కొత్త దృక్పథాన్ని పెంపొందించారు. రచయితగా గోపాలకృష్ణను ప్రత్యేకంగా నిలిపే అంశాల్లో ముఖ్యమైనవి - పదజాలంలో స్పష్టత, భావ ప్రకటనలో లోతు, విమర్శలో నిజాయితీ, సంపాదకత్వంలో తాత్విక నిబద్ధత. రచనను వృత్తిగా కాక, బాధ్యతగా పరిగణించి, జీవితాన్ని సాహిత్యానికి అంకితం చేసిన అరుదైన ఉదాహరణగా ఆయన నిలిచారు. రెంటాల గోపాలకృష్ణ రచనలు నేటికీ సమకాలీనతను కలిగి ఉన్నాయి. సామాజిక సమస్యలను కేంద్రంగా ఉంచుకుని, మార్పుకు మార్గనిర్దేశం చేసే శక్తిని వాటిలో నిక్షిప్తం చేశారు. ఆయన జీవితమే ఒక ఉద్యమం, రచనలే ఒక సందేశం. భావసాంద్రతతో కూడిన ఆయన రచనలు పాఠకులను కలచి వేస్తాయేమో కానీ, తేలికగా వదిలిపెట్టవు. ఆయన కలం ప్రశ్నించేది - సమాజాన్ని, చట్టాలను, మనవాణ్ని. ఆయన రచనలను చదవడం ద్వారా మనం మనల్ని మళ్ళీ ఆలోచించుకోవాల్సిన అవసరం ఏర్పడుతుంది. రెంటాల గోపాలకృష్ణ ఒక రచయిత మాత్రమే కాదు - ఒక అభ్యుదయ దృక్కోణం. సాహిత్యాన్ని మార్పు కోసం, మానవీయత కోసం, సమాజపు అణగారిన గొంతుకలకు మద్దతుగా వినిపించిన ఆత్మగాథగా ఆయన రచనలు నిలిచి పోయాయి. తెలుగు సాహిత్యంలో ఆయన ఒక శాశ్వత శిఖరం. ఆయన రచనలను మనం గౌరవించాలి కాదు - అనుసరించాలి. ఎందుకంటే ఆయన కలం భావాలకు మార్గాన్ని చూపినది, సమాజానికి దిక్సూచి అయినది.

# విలక్షణ నటుడు ఎస్వీ రంగారావు

తెలుగు సినీ చరిత్రలో ఒక ప్రత్యేక విలక్షణ నటులు ఎస్వీ రంగారావు. రంగారావు తన నటనలో ఆంగిక, వాచిక, ఆహార్య, సాత్వికా భినయాలు కలబోసిన నటుడు. సహజ నటుడిగా పేరు గాంచారు. పౌరాణిక, సాంఘిక, చారిత్రిక, ఐతిహాసిక పాత్రలు ఏవైనా వాటిల్లో పరకాయ ప్రవేశం చేసి, అందరి మన్ననలు పొందిన మహానటులు యస్వీఆర్. నవరసాలను అలవోకగా అవలీలగా పాత్రల ద్వారా ఒలికించిగల అతికొద్ది మంది నటుల్లో ఎస్వీఆర్ ది అగ్రస్థానం. ఎస్వీ రంగారావు కృష్ణా జిల్లా లోని నూజివీడులో, 1918 జూలై 3 వ తేదీన జన్మించారు. మద్రాసు హిందూ హైస్కూలులో తన పదిహేనవ ఏట మొదటి సారిగా నాటకంలో నటించారు. తన నటనకు అందరి నుంచి ప్రశంసలు రావడంతో ఆయనలో నటుడు కావాలన్న కోరికకు బీజం పడింది. తర్వాత పాఠశాలలో ఏ నాటకం వేసినా ఏదో ఒక పాత్రలో నటించేవారు. వక్తృత్వ పోటీల్లో పాల్గొనేవారు. క్రికెట్, వాలీబాల్, టెన్నిస్ క్రీడల్లోనూ ప్రవేశం ఉండేది. 1936 లో జరిగిన ఆంధ్ర నాటక కళాపరిషత్తు ఉత్సవాలలో రంగారావు బళ్ళారి రాఘవ, గోవిందరాజు సుబ్బారావు లాంటి ప్రఖ్యాత నటులను చూసి తాను కూడా ఎలాగైనా నటుడు అవ్వాలనుకున్నారు. మద్రాసులో ఎక్కడ తెలుగు నాటకాలు జరుగుతున్నా హాజరయ్యేవారు. అన్ని భాషల సినిమాలు శ్రద్ధగా చూసేవారు. వాటిని విశ్లేషించేవారు. ఇంటర్ పరీక్షకు 45 మంది హాజరయితే అందులో రంగారావు ఒక్కడే ఉత్తీర్ణుడు కావడం విశేషం. రంగారావు కు మాత్రం నటుడు కావాలనే కోరిక బలంగా ఉండేది. బాగా చదువుకుంటూనే నటనను కూడా వదిలి పెట్టలేదు. కాకినాడ లోని యంగ్ మెన్స్ హ్యాపీ క్లబ్ లో చేరి ఎన్నో నాటకాల్లో పాల్గొన్నారు. ఆయనకు ఇక్కడ అంజలీదేవి, ఆదినారాయణ రావు, బి.ఎ.సుబ్బారావు, రేలంగి వంటి వారితో పరిచయం ఏర్పడింది. నాటకాల్లో రంగారావు అనేక వైవిధ్యమైన పాత్రలు పోషించారు. పీష్వా నారాయణరావు వధ నాటకంలో రంగారావు ఇరవై రెండేళ్ళ వయసులో అరవై ఏళ్ళ వృద్ధుని పాత్ర ధరించి మెప్పించారు. ఖిల్జీ రాజ్యపతనం నాటకంలో మాలిక్ కపూర్ పాత్రలో, స్ట్రీట్ సింగర్ నాటకంలో విలన్ పాత్ర మొదలైన పాత్రలు పోషించారు. రంగారావు కు ఇంగ్లీషు మీద కూడా పట్టు ఉండటంతో షేక్స్‌పియర్ నాటకాల్లోని సీజర్, ఆంటోనీ, షైలాక్ లాంటి పాత్రలు పోషించేవారు. నాటకాలు వేస్తూనే బి. ఎస్. సి పూర్తి చేశారు. మొదట బందరు లో తర్వాత విజయ నగరంలో ఫైర్ ఆఫీసరు గా పనిచేశారు. ఈ ఉద్యోగంలో రంగారావుకు పెద్దగా పని ఉండేది కాదు. కానీ ఉద్యోగ స్వభావ రీత్యా ఖాళీ సమయాల్లో నటించడానికి వీలులేదు. తాను కళకు దూరం అవుతున్నేనేమో నని భావించిన రంగారావు ఆ ఉద్యోగం నుంచి బయటకు వచ్చేశారు. ఆయన నటించిన మొట్టమొదటి చిత్రం 1946లో వచ్చిన వరూధిని అనే చిత్రం. తొలి సినిమాలో పాత్ర పోషించినందుకు గాను రూ.750 పారితోషికంగా అందుకున్నారు. ఎల్. వి. ప్రసాద్ దర్శకత్వంలో వచ్చిన మనదేశం, పి. పుల్లయ్య దర్శకత్వంలో వచ్చిన తిరుగుబాటు చిత్రంలో కూడా అంతగా ప్రాధాన్యం లేని పాత్రలే వచ్చాయి. అయినా రంగారావు నిరుత్సాహ పడకుండా మంచి అవకాశం కోసం ఎదురుచూడ సాగారు. నాగిరెడ్డి, చక్రపాణి కలిసి విజయా ప్రొడక్షన్స్ అనే నిర్మాణ సంస్థను స్థాపించారు. ఈ సంస్థ తొలిసారిగా నిర్మించిన షావుకారు సినిమాలో సున్నపు రంగడు అనే కీలకమైన పాత్రను రంగారావు కిచ్చారు. ఈ సంస్థలో ప్రవేశించడం రంగారావు కెరీర్ కు గట్టి పునాది పడింది. తర్వాత అదే సంస్థ నిర్మించిన పాతాళ భైరవి (1951) సినిమాలో అతి ముఖ్యమైన మాంత్రికుడి పాత్రను రంగారావు కిచ్చారు. పరభాషా సినిమాలు కూడా ఎన్నో పేరు ప్రఖ్యాతులు సంపాదించి పెట్టాయి. హిందీ భాషలో ప్రవేశమున్న రంగారావు తన పాత్రకు తానే డబ్బింగ్ చెప్పుకున్నారు. భానుమతి దర్శక నిర్మాత వచ్చిన నాది ఆడజన్మే ఆధారంగా హిందీలో తీసిన మై భీ లడ్కీ హూ లాంటి హిందీ చిత్రాల్లో నటించారు. భూకైలాస్, మాయాబజార్ లాంటి కన్నడ చిత్రాలలోనూ, విదయాగలే ఎతిలే ఎతిలే, కవిత వంటి మలయాళ చిత్రాలలో కూడా నటించారు. నటసామ్రాట్, విశ్వనట చక్రవర్తి మొదలగు బిరుదులతో తెలుగు ప్రేక్షకులు ఆయన్ను గౌరవించారు. ఎస్వీయార్ నటించిన నర్తనశాల ఇండొనేషియా లోని జకార్తాలో ఆఫ్రో-ఆసియా అంతర్జాతీయ చిత్రోత్సవము?లో ప్రదర్శించ బడడమే కాకుండా కీచకపాత్రకు గాను ఎస్వీయార్ అప్పటి ఎన్నో చిత్రాల కథా నాయకులను వెనుకకు నెట్టి భారతదేశం నుంచి తొలి అంతర్జాతీయ ఉత్తమ నటుడుగా బహుమతి పొందారు. కొన్ని చిత్రాలకు ఆయన దర్శకత్వం వహించారు. ముఖ్యంగా ఆయన దర్శకత్వం వహించిన చదరంగం చిత్రానికి రెండో ఉత్తమ చిత్రంగా నంది పురస్కారం లభించింది. రెండో చిత్రం బాంధవ్యాలు ఉత్తమ చిత్రంగా నంది పురస్కారం అందుకున్నది. మొదటి సినిమా వైఫల్యం తర్వాత రంగారావు జంషెడ్పూర్ లో టాటా కంపెనీలో ఉద్యోగం లో చేరారు. ఇదే సమయంలో ఆయన మేనమామ బడేటి వెంకట రామయ్య, కోటేశ్వరమ్మ దంపతుల కుమార్తె లీలావతిని 1947 డిసెంబరు 27న వివాహం చేసుకున్నారు. వ్యక్తిగా రంగారావు చమత్కారి, సహృదయుడు. సినిమా సెట్స్ మీద గంభీరంగా ఉండేవారు. వ్యక్తిగత విషయాలు సహనటులతో చర్చించడానికి ఇష్టపడేవారు కాదు. ఆయన ఇష్టదైవం శివుడు. ప్రతిరోజూ శివపూజ చేసిన తర్వాత దినచర్య ప్రారంభించేవారు. యస్వీఆర్ ఒక వేదాంతి. ఆయన ఇంటి లైబ్రరీలో వివేకానందునికి సంబంధించిన పుస్తకాలు ఎన్నో ఉండేవి. తానే స్వయంగా కొన్ని రచనలు కూడా చేశారు. ప్రజాహిత సంస్థలకు లెక్కలేనన్ని విరాళాలు ఇచ్చారు. చైనాతో యుద్ధం వచ్చినపుడు ఏర్పాటు చేసిన సభలో పదివేల రూపాయలు విరాళం ఇచ్చారు. తర్వాత పాకిస్తాన్‌తో యుద్ధం వచ్చినపుడు కూడా ఎన్నో సభలు నిర్వహించి, మిగతా నటులతో కలసి ఎన్నో ప్రదర్శనలు ఇచ్చి, విరాళాలు సేకరించి, ఆ డబ్బును రక్షణ నిధికి ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ లో ఏలూరు, రాజమండ్రి, విజయవాడ, తిరుపతి, పాలకొల్లు, సామర్లకోట, పెనుగొండ, అనకాపల్లి లాంటి ఊర్లలో ఆయనకు సన్మానాలు జరిగాయి. జకార్తాలో పురస్కారం అందుకుని మద్రాసు వచ్చాక మద్రాసు సోషల్ అండ్ కల్చరల్ క్లబ్ , ఆంధ్రా ఫిల్మ్ జర్నలిస్టు సంఘం , దక్షిణ భారత ఫిల్మ్ వాణిజ్య మండలి, మద్రాసు సినిమా ప్రేక్షక సంఘాలు ఘనంగా సన్మానించారు. అన్నై, శారద, నానుం ఒరుపెణ్, కర్పగం, నర్తనశాల సినిమాలకు భారత రాష్ట్రపతి చేతుల మీదుగా పారితోషికం స్వీకరించారు. విశ్వనటచక్రవర్తి, నటసార్వభౌమ, నటసింహ, నటశేఖర తదితర బిరుదులు పొందారు. రంగారావు దర్శకత్వం వహించిన మొదటి చిత్రం చదరంగం ద్వితీయ ఉత్తమ చిత్రంగా నంది అవార్డును, రెండవ చిత్రం బాంధవ్యాలు తొలి ఉత్తమ చిత్రంగా నంది అవార్డును గెలుచుకున్నాయి. నర్తనశాల చిత్రంలో నటనకు ఇండోనేషియా ఫిలిం ఫెస్టివల్లో ఉత్తమ నటుడి అవార్డు, అదే పాత్రకు రాష్ట్రపతి అవార్డు అందుకున్నాడు. 2013 లో భారత సినీ పరిశ్రమ వందేళ్ళ సందర్భంగా విడుదలయిన తపాళాబిళ్ళలలో ఒకటి ఎస్వీ రంగారావు మీద విడుదలయింది. రంగారావుకు తొలినాళ్ళలో మంచి పేరు తెచ్చిన షావుకారు చిత్రంలోని సున్నం రంగడి పాత్ర కోసం తన స్వగ్రామంలో కోడి రంగడు అనే రౌడీని మనసులో పెట్టుకుని అతని మాట తీరుని, ప్రవర్తనా విధానాన్ని అనుకరించారు. సంతానం చిత్రంలో ఆయన పోషించిన గుడ్డివాని పాత్ర కోసం కొన్నాళ్ళు పాటు అంధుల ప్రవర్తనను గమనించారు. మాంత్రికుడి పాత్ర కూడా తాను ఆంగ్ల నాటకాల్లో ధరించిన షైలాక్ పాత్రలను ఆధారంగా చేసుకుని మరింత రౌద్రరసాన్ని కలిపి తనదైన శైలిలో నటించారు. రంగారావు యుముడి పాత్ర పోషించిన సతీ సావిత్రి సినిమా మద్రాసులో జెమినీ స్టూడియోలో చిత్రీకరణ జరుగుతుండగా మద్రాసు పర్యటనకు వచ్చిన చైనా ప్రధాని చౌ ఎన్ లై ఈయన నటనను అభినందించారు. జులై 3, 2018న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఏలూరులో పన్నెండున్నర అడుగుల ఎత్తైన రంగారావు కంచు విగ్రహాన్ని ఆవిష్కరించారు. 1974 జూలై 18వ తేదీన మద్రాసులో కన్ను మూశారు.